LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,225 | పేజీలు -12 | గురువారం - 10 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలదే కీచకపర్వం.. వీడియో విడుదల చేసిన మంత్రి సీతక్క



- ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల మధ్యలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వచ్చారు
- కోవా లక్ష్మీ, సబితా ఇంద్రారెడ్డిపై ఆ పార్టీ ఎమ్మెల్యేలే అనుచితంగా వ్యవహరించారు
- నవీన్ రెడ్డి నెట్టుకుంటూ పోయినప్పుడు ఆ మహిళా ఎమ్మెల్యేలు అయ్యో అని అరిచారు

# అది ఫాంహౌస్ భావజాలం.. సభ్యులతో అమలు చేయిస్తున్నారు

## "అసెంబ్లీ వద్ద ఘటన ఆషామాషీగా జరిగింది కాదు

- ఒక తల్లిని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరం
- సభాపతిపై వ్యాఖ్యలు యావత్ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ
- నిబంధనల ప్రకారం శాసనమండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలి
- ఘటనపై భారాస అధినేత కేసీఆర్ స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ సంస్కృతి, సంస్కారం, మహిళల పట్ల గౌరవానికి సంబంధించిన సమస్య



హైదరాబాద్: భారాస నాయకత్వం ఫాంహౌస్ భావజాలాన్ని సభ్యులతో అమలు చేయించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందున తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై నిబంధనల ప్రకారం శాసనమండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని, ఘటనపై భారాస అధినేత కేసీఆర్ స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని శాసనసభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మిగతా 2 లో



## ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు.. ప్రజా సమస్యలపై వేసిన సస్పెన్షన్ వేటు: హరీశ్ రావు

- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసిన స్పీకర్
- బీఆర్ఎస్ సభ్యులను కక్షపూరితంగా సస్పెండ్ చేశారన్న హరీశ్
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే భయంతోనే కుట్రలు చేస్తున్నారని మండిపాటు

## గవర్నర్‌ను కలిసిన కేటీఆర్.. కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ

### గవర్నర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ

- 1000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని విమర్శ
- తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులు చేశారని ఫిర్యాదు
- దాడులకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు అందజేత
- రైతు బంధు, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై ఆరోపణ



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. మిగతా 2 లో



## తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు.. బుక్‌లెట్ విడుదల

శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

సెప్టెంబర్‌లో సాలకట్ల, అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు

ఉత్సవాల షెడ్యూల్‌తో కూడిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ

తిరుమల అన్నమయ్య భవనంలో విడుదల చేసిన చైర్మన్ బీఆర్ నాయుడు

# స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి

## సర్ ప్రక్రియలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వెల్లడి

- అధికార దుర్వినియోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ శ్రేణులు నిలబడాలని పిలుపు
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా



అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, మిగతా 2 లో

## ఇరాన్‌కు అణ్వాయుధం దక్కే ఛాన్సే లేదు: ట్రంప్



ఆ దేశాన్ని ఇప్పటికే తీవ్రంగా శిక్షించామని వ్యాఖ్య

9/11 దాడుల 25వ వార్షికోత్సవ సభలో కీలక వ్యాఖ్యలు

9/11 హీరో వెల్లెస్ క్రౌథర్‌కు మరణానంతరం అత్యున్నత పౌర పురస్కారం

# పోలవరాన్ని గోదాట్లో కలిపారు.. మెగా డీఎస్సీకి అడ్డుపడ్డారు

## గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విభజన కన్నా ఎక్కువ నష్టం జరిగింది

- రాజకీయ కక్షతో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు
- హింసను ప్రేరేపిస్తూ గొడ్డలి పార్టీ కుట్రలకు పాల్పడుతోంది
- మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు వందల కేసులు వేశారు
- ప్రజల మద్దతుతోనే పోలవరం, అమరావతి నిర్మాణం సాధ్యమవుతోందని ఉద్ఘాటన



అమరావతి: కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే, 'గొడ్డలి పార్టీ' కుట్రలు పన్నుతోందని, జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' సభలో పాల్గొన్న ఆయన.. రాష్ట్ర విభజన నష్టాలు, గత ప్రభుత్వ తీరు, మిగతా 2 లో



## ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన.. కేంద్రానికి మద్దతు

- ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అసెంబ్లీలో వెల్లడి
- ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వాదనకు తెలంగాణ మద్దతు

## ఎన్నారైల అండతోనే గెలిచాం.. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కొండంత బలమిచ్చారు: నారా లోకేశ్



- ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ఎన్నారైల కృషి మరువలేనిదని కొనియాడిన మంత్రి లోకేశ్
- తెలుగుజాతిని ప్రపంచంలో నెం.1గా నిలిపే బాధ్యతను సమిష్టిగా తీసుకుందామని పిలుపు
- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నిరసనలకు పిలుపు
- 2029 ఎన్నికల్లోనూ ఎన్డీయేను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టీకరణ



## బంగ్లాదేశ్‌లో హిందువులపై మళ్లీ అఘాయిత్యాలు.. ఇద్దరి దారుణ హత్య

బంగ్లాదేశ్‌లో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు హత్య

నౌగావ్‌లో స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తాపై దుండగుల దాడి

దత్తా వద్ద నుంచి బంగారం, నగదు దోపిడీ

కాక్స్‌బజార్‌లో రాణి సుశీలను ఇంట్లోనే కత్తితో పొడిచిన దుండగుడు

దొంగతనానికి వచ్చిన వ్యక్తే దాడి చేసినట్లు పోలీసుల నిర్ధారణ

## పోలవరాన్ని గోదాట్లో కలిపారు.. మెగా డీఎస్సీకి అడ్డుపడ్డారు

అమరావతి: కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే, 'గొడ్డలి పార్టీ' కుట్రలు పన్నుతోందని, జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' సభలో పాల్గొన్న ఆయన.. రాష్ట్ర విభజన నష్టాలు, గత ప్రభుత్వ తీరు, కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకషంగా ప్రసంగించారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్ర విభజన కంటే ఎక్కువ నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "రాజకీయ కక్షతో పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదాట్లో కలిపేశారు. కాంట్రాక్టర్‌ను మార్చకుండా ఉంటే 2021కే ప్రాజెక్టు పూర్తయ్యేది. ఇప్పుడు కరవు పరిస్థితుల్లో ఆ ప్రాజెక్టు రాష్ట్రాన్ని ఆదుకునేది. గత పాలనలో బయటకు రావాలంటే, మాట్లాడాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఏపీపీఎస్సీ గ్రూప్-1 పేపర్లను ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లతో దిద్దించి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని సర్వనాశనం చేశారు. కల్తీ మద్యం కారణంగా సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు" అని ఆయన ఆరోపించారు. వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ చంద్రబాబు విరుచుకుపడ్డారు. "ప్రజల సమస్యలపై చర్చించమని అసెంబ్లీకి రమ్మంటే వచ్చేది లేదని మొండికేస్తున్నారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయటకు వస్తే చాలు, ఎక్కడికి వెళ్లినా హింసే. 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తారు. ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలి ఇచ్చి హింసను ప్రేరేపిస్తారు. సామాజిక మాధ్యమాల్లో మా కుటుంబ సభ్యులపై అసభ్యంగా రాతలు రాయిస్తారు. ఒక రాజకీయ పార్టీగా ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో తాను ఎప్పుడూ కఠినంగానే వ్యవహరిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. "గతంలో నక్సల్స్ సిద్ధాంతాన్ని వ్యతిరేకించాను. అలిపిరిలో నాపై క్లెమోర్ మైన్స్ పేల్చినా ప్రజల కోసమే పనిచేస్తున్నాను. ముఠా కక్షల విషయంలో మాట వినని నా పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలను అరెస్టు చేయించిన చరిత్ర నాది. సీఎంగా నేను సమర్థవంతంగా పనిచేయకపోతే రాష్ట్రానికి నష్టం జరుగుతుంది" అని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతు ఢిల్లీలోనూ సంజీవనిగా పనిచేసిందని, దీనివల్లే రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నామని చంద్రబాబు తెలిపారు. పోలవరం, అమరావతి నిర్మాణ పనులను తిరిగి చేపట్టగలిగామన్నారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును తానే ప్రారంభించానని, ఆ నీటితో ప్రజల ముఖాల్లో ఆనందం చూసినప్పుడు తనకు ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రయత్నిస్తే, 350 కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని, సరైన ఆధారాలు లేవని కోర్టు కూడా వారిని మందలించిందని గుర్తుచేశారు. గొడ్డలి పార్టీ ఎన్ని కుట్రలు చేసినా బెదిరేది లేదని, ప్రజల కోసమే నిత్యం ఆలోచిస్తానని ఆయన స్పష్టం చేశారు. రూ. 240 కోట్ల వ్యయంతో కోనసీమలో గ్రిడ్ ఆధునీకరణ చేపట్టి 3 ఫేస్ కరెంటు అందిస్తున్నామని, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తూ పాలనను మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి: జగన్

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల ప్రయోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ కార్యకర్తలు గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఈరోజు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరిట చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల వెనుక స్థానిక ఎన్నికలను తప్పించుకునే కుట్ర ఉందనే అనుమానాలు ఉన్నాయన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయంటే, ఎన్నికలు ఏ రీతిలో సజావుగా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం పారదర్శక ఎన్నికలు సాధ్యం కావని... నిత్యం ఏదో ఒక డ్రామా ఆడుతూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. గతంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను తీసుకెళ్లిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు అదే 23 సీట్లకు పరిమితం చేసి గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. దౌర్జన్యాలు, అబద్ధాలు ఎల్లకాలం సాగవని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## గవర్నర్‌ను కలిసిన కేటీఆర్..
## కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు నిరసనగా నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లిన తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని, ఈ దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా తమ పార్టీ నేతలపైనే అక్రమంగా కేసులు బనాయించారని ఆయన మండిపడ్డారు. వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, 1,000 రోజులు గడిచినా 420కి పైగా వాగ్దానాలను గాలికొదిలేసిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద రూ. 73,000 కోట్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రైతు బీమాను నీరుగార్చి, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిణామాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు కేటీఆర్ వివరించారు.

## ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు..
## ప్రజా సమస్యలపై వేసిన సస్పెన్షన్ వేటు: హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ సభ్యులను ఈ సెషన్ ముగిసేంత వరకు సస్పెండ్ చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సస్పెన్షన్ కు గురైన తర్వాత మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేసిన వేటు కాదని, తెలంగాణ ప్రజల సమస్యలపై విధించిన సస్పెన్షన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ఘటనలపై అసెంబ్లీ వేదికగా ప్రశ్నిస్తున్నందుకే, నిలదీస్తున్నందుకే కక్షపూరితంగా సస్పెండ్ చేశారని మండిపడ్డారు. "ప్రజలేమో 'మా సమస్యలపై మాట్లాడండి' అని అడుగుతుంటే... రేవంత్ రెడ్డి మాత్రం 'సభ నుంచి బీఆర్ఎస్‌ను బయటకు తోసేయండి' అని మార్షల్స్‌ను ఆదేశిస్తున్నారు" అని హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే భయంతోనే ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నియంతృత్వం ఎంత పెరిగితే.. ప్రజా తిరుగుబాటు అంత బలపడుతుందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని ఆయన హెచ్చరించారు.

## ఏపీ పర్యాటకానికి కొత్త జోష్.. 10 ప్రాంతాల్లో సీ ప్లేన్ల సందడి!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. రాష్ట్రంలోని కీలక పర్యాటక ప్రాంతాలను జల మార్గాల ద్వారా అనుసంధానించే సీ ప్లేన్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు స్కైహాక్ ఏవియేషన్, మారిటైం ఎనర్జీ హెలి ఎయిర్ సర్వీసెస్ (మె హెయిర్) సంస్థలు ముందుకు రాగా, కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ వాటి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రాంతాలను గుర్తించారు. విజయవాడ (బెర్మ్ పార్క్), శ్రీశైలం, విశాఖపట్నం, తిరుపతి (రాయలచెరువు), సూర్యలంక, గండికోట, కాకినాడ, అరకు (బొర్రాపుట్), లంబసింగి (తాజంగి రిజర్వాయర్), పోలవరంలలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో వాటర్‌డ్రోమ్ (మినీ విమానాశ్రయాలు) నిర్మాణానికి రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) త్వరలో టెండర్లు పిలవనుంది. ఒక్కో వాటర్‌డ్రోమ్ నిర్మాణానికి సుమారు రూ.20 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఆపరేటర్లుగా సంస్థలు ముందుకు రావడంతో, వాటర్‌డ్రోమ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే ఆయా సంస్థల ప్రతినిధులు ఈ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. గతేడాది విజయవాడలోని బెర్మ్ పార్కు నుంచి శ్రీశైలం వరకు నిర్వహించిన ట్రయల్ రన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా సీ ప్లేన్‌లో ప్రయాణించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ ప్రయోగం కార్యరూపం దాల్చనుంది. అయితే, అన్ని ప్రాంతాల్లో ఒకేసారి కాకుండా డిమాండ్‌ను బట్టి దశలవారీగా సేవలను ప్రారంభించనున్నారు. తొలి దశలో విజయవాడ, శ్రీశైలం, విశాఖపట్నం, లంబసింగి, సూర్యలంక, కాకినాడలలో సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుకు కేంద్రం 'ఉడాన్' పథకం కింద ఆర్థిక చేయూత అందించనుంది. ప్రయాణికుల నుంచి ఆదరణ పెరిగే వరకు, ఆపరేటర్లకు సంభవించే నష్టాలను భర్తీ చేసేందుకు లోటు భర్తీ నిధి (వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ - వీజీఎఫ్) కింద తోడ్పాటు అందిస్తుంది. రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుండటంతో సీ ప్లేన్లకు మంచి ఆదరణ లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇప్పటికే కేరళ, గుజరాత్‌లలో ఉడాన్ పథకం కింద సీ ప్లేన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు వాటి సరసన ఆంధ్రప్రదేశ్ కూడా చేరనుంది. ఈ వాటర్‌డ్రోమ్‌లను కేవలం సీ ప్లేన్లకే కాకుండా, ఇతర పర్యాటక బోట్ల అవసరాలకు కూడా వినియోగించుకునేలా డిజైన్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలదే కీచకపర్వం..
## వీడియో విడుదల చేసిన మంత్రి సీతక్క

హైదరాబాద్: బీఆర్ఎస్‌ఎమ్మెల్యేలు సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలపట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనపై వీడియోను ఆమె విడుదల చేశారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవలక్ష్మీలను వెనక నుంచి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి తోసేయడంతోపాటు.. గంగుల కమలాకర్ మహిళా ఎమ్మెల్యేలను వెనకనుంచి నెట్టుకుంటూ ముందుకు వచ్చారని తెలిపారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన మంత్రి సీతక్క.. ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల మధ్యలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వచ్చారని... అలా చొరబడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కోవా లక్ష్మీ, సబిత ఇంద్రారెడ్డిపై ఆ పార్టీ ఎమ్మెల్యేలే అనుచితంగా వ్యవహరించారని తెలిపారు. నవీన్ రెడ్డి నెట్టుకుంటూ పోయినప్పుడు ఆ మహిళా ఎమ్మెల్యేలు అయ్యో అని అరిచారని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలను వెనక నుంచి తోసిన గంగుల కమలాకర్, సుధీర్‌రెడ్డిలది కీచకపర్వమని విమర్శించారు.

# ఎన్నారైల అండతోనే గెలిచాం.. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కొండంత బలమిచ్చారు

అమరావతి: 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడటంలో ప్రవాస తెలుగువారి (ఎన్నారై) పాత్ర మరువలేనిదని, వారి అండతోనే తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలుగుజాతిని ప్రపంచ యవనికపై నంబర్ వన్ స్థానంలో నిలిపే బాధ్యతను అందరం కలిసికట్టుగా తీసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో కూడా ఎన్డీయే కూటమిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఎన్నారై టీడీపీ సెంట్రల్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, నూతనంగా ఎన్నికైన సభ్యులతో ఎన్నారై సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. గ్లోబల్ ఎన్నారై టీడీపీ అధ్యక్షుడిగా డాక్టర్ పి. గురురాజా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రపంచంలో తెలుగువారు లేని దేశం లేదు. ఏ దేశానికి వెళ్లినా కనీసం 20 మంది తెలుగువాళ్లు మనకు కనిపిస్తారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్. ఆయన రాజకీయాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి, చదువుకున్న వారికి, మేధావులకు అవకాశాలు కల్పించారు. ఆయన ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో 50 శాతం స్థానాల్లో యువత గెలుపొందగా, ఏడుగురు ఎన్నారైలకు టీడీపీ అవకాశం కల్పించింది. వారిలో పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి కావడం మనందరికీ గర్వకారణం" అని వివరించారు.

### కష్టకాలంలో ఎన్నారైలే కొండంత బలం

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చూశారు. ఆనాడు అమరావతి ఉద్యమానికి ఎన్నారైలు అండగా నిలిచారు. వారిపై అక్రమ కేసులు పెట్టినా భయపడలేదు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు 50 దేశాల్లోని 200 నగరాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి తమ గళాన్ని వినిపించారు. ఆ సమయంలో 'మనకు ఈ రాజకీయాలు అవసరమా' అని నా భార్య బ్రహ్మణి నన్ను ప్రశ్నించింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మీరు నిర్వహించిన 'ఐయామ్ విత్ సీబీఎన్' కార్యక్రమం మా కుటుంబానికి కొండంత బలాన్నిచ్చింది. మళ్లీ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పాన్ని బలపరిచింది. ఎంతోమంది ఎన్నారైలు వేల డాలర్లు ఖర్చుపెట్టుకుని ఓటు వేయడానికి రాష్ట్రానికి వచ్చారు. ఉద్యోగాలకు సెలవులు పెట్టి గ్రామాల్లో తిరిగి ప్రజలను చైతన్యపరిచారు. మీ కృషితోనే ఈ రోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడింది" అని లోకేశ్ భావోద్వేగంగా ప్రసంగించారు.

### ఎన్నారైలు.. అత్యంత నమ్మకమైన భారతీయులు

ఎన్నారైలు అంటే 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్' అని అభివర్ణించిన లోకేశ్, వారు మంచి ఉద్యోగాలు చేస్తున్నా నమ్ముకున్న పార్టీ కోసం, తెలుగుజాతి కోసం నిలబడ్డారని ప్రశంసించారు. "విదేశాల్లో ఉంటూ కూడా మీ పిల్లలకు అద్భుతమైన తెలుగు నేర్పిస్తున్నారు. సొంత గ్రామాలపై మమకారం, సేవాభావంతో మీరు చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మీ నిబద్ధతకు హృదయపూర్వక నమస్కారాలు" అని అన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా తెలుగువారికి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఉత్తరాఖండ్ వరదలు, ఉక్రెయిన్ యుద్ధం, నేపాల్ సంక్షోభం సమయంలో ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి తెలుగువారిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చిన ఘనత చంద్రబాబుదని తెలిపారు.

### చంద్రబాబు అరెస్ట్‌కు మూడేళ్లు.. నిరసనకు పిలుపు

చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిందని లోకేశ్ గుర్తుచేశారు. "దొంగ కేసు పెట్టి అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అన్నారు, తర్వాత రూ.300 కోట్లు, చివరికి రూ.3 కోట్లకు తగ్గించారు. కానీ ఒక్క రూపాయి అవినీతిని కూడా నిరూపించలేకపోయారు. ఐటీ, ఈడీ, కోర్టులు క్లీన్‌చిట్ ఇచ్చాయి. ఆయన ఏ తప్పూ చేయలేదు. ఆయన అభివృద్ధి చేసిన ప్రాంతంలోనే ఆయన్ను జైల్లో నిర్బంధించారు. ఆ 53 రోజులు మనమంతా పోరాడాం. ఆ అక్రమ నిర్బంధానికి గుర్తుగా ఈ రోజు రాత్రి అందరూ తమ ఇళ్లలో 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలపాలి" అని పిలుపునిచ్చారు.

### పార్టీ బలోపేతానికి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి

ఎన్నారైలు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, తాము పనిచేస్తున్న కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలని లోకేశ్ కోరారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నారైలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఎన్నారై సభ్యత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ 'మై టీడీపీ యాప్' ద్వారా అనుసంధానం కావాలని సూచించారు. "ఏ దేశంలో పది మంది తెలుగువారు ఉన్నా అక్కడ ఎన్నారై టీడీపీ కమిటీ ఉండాలి. రాబోయే 30 రోజుల్లో కమిటీల నియామకాన్ని పూర్తిచేయాలి. కష్టపడిన వారికే పదవులు ఇవ్వాలి" అని దిశానిర్దేశం చేశారు.

# అది ఫాంహౌస్ భావజాలం.. సభ్యులతో అమలు చేయిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

నిబంధనల ప్రకారం శాసనమండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని, ఘటనపై భారాస అధినేత కేసీఆర్ స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని శాసనసభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ఉపముఖ్యమంత్రి సభలో మాట్లాడారు. "అసెంబ్లీ వద్ద ఘటన ఆషామాషీగా జరిగింది కాదు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందనే అనుమానాలున్నాయి. శాసనసభ సమావేశాలకు ముందు రోజు ఫాంహౌస్‌లో భారాస శాసనసభాపక్ష సమావేశం జరిగింది. అక్కడి భావజాలం ఆధారంగానే కొందరు భారాస సభ్యులు ప్రవర్తించారు. గత భారాస ప్రభుత్వ హయాంలోనే సభలోకి బ్యాడ్జీలు తీసుకురావొద్దని, ప్రదర్శనాత్మక గుర్తులున్న దుస్తులు ధరించరాదని రూల్ బుక్‌లో పొందుపరిచారు. వారు రూపొందించిన నిబంధనలను అమలు చేస్తున్న సభాపతిని పరుష పదజాలంతో దూషించడం ఎంత వరకు సమంజసం. ఇది దళిత వర్గాలకు సంబంధించిన అంశం కాదు. తెలంగాణ సంస్కృతి, సంస్కారం, మహిళల పట్ల గౌరవానికి సంబంధించిన సమస్య. ఒక తల్లిని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరం. సభాపతిపై వ్యాఖ్యలు యావత్ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ. ఇది ఒక వ్యక్తికి జరిగిన అవమానం కాదు. మొత్తం చట్టసభకు జరిగిన అవమానం. స్పీకర్‌ను 'దళిత స్పీకర్'గా చూడటం సరికాదు. ఆయన మొత్తం శాసనసభకే సభాపతి. భారాస పాత భూస్వామ్య, ఫ్యూడల్ మనస్తత్వాన్ని మరిచిపోలేదు. ప్రజాస్వామ్యం, తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వంపై దాడి చేసే శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారాసను శాసనసభలోనే కాదు.. ప్రతి గ్రామంలోనూ ప్రజలు దూరంగా ఉంచాలి" అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### ఆత్మగౌరవమే మా అలంకారం: మంత్రి దామోదర్

భావప్రకటన స్వేచ్ఛ అంటే ఒకరి తల్లిని అవమానించే హక్కు కాదు.. విమర్శించే హక్కు అంటే ఒకరి కులాన్ని కించపరచడం కాదని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "రాజకీయాల్లో విమర్శలు, అభిప్రాయ భేదాలు సహజం. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను అవమానించడం అత్యంత దిగజారుడుతనం. తప్పు జరిగినప్పుడు పశ్చాత్తాపం వ్యక్తం చేయడం, క్షమాపణ చెప్పడం కనీస సంస్కారం. ఘటన జరిగి సుమారు 30 గంటలు గడిచినా వారిలో స్పష్టమైన పశ్చాత్తాపం కనిపించకపోవడం బాధాకరం. మాకు అవమానాలు, పోరాటాలు కొత్తకాదు. ఆత్మగౌరవంతో ఇక్కడి వరకు వచ్చాం. ఆత్మగౌరవమే మా అలంకారం. అదే మా స్ఫూర్తి" అని పేర్కొన్నారు.

### స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన దూషణలను ఖండిస్తూ సభ తీర్మానం..

"శాసనసభ ప్రాంగణంలోని గేట్ నంబరు-3 సమీపంలో ఈ నెల 7న భారాస ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలు స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోంది. ఇది తెలంగాణ శాసనసభ గౌరవం, హక్కులు, సంస్థాగత సమగ్రతకు విఘాతం కల్గించే చర్య. తమ పార్టీ సభ్యుల అనుచిత ప్రవర్తనకు ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్‌రావు బాధ్యత వహించి సభ హుందాతనం పరిరక్షించేందుకు స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సభ తీర్మానిస్తోంది. అదే విధంగా తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలు ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా ఉన్నందున తీర్మానం ప్రతిని, సభ ముందు ఉంచిన ఘటనకు సంబంధించిన ఆధారాలతో శాసనమండలి ఛైర్మన్‌కు పంపించాలని సభ తీర్మానిస్తోంది. ఈ విషయంలో నిబంధనలకు అనుగుణంగా శాసనమండలి ఛైర్మన్ తదుపరి చర్యలు తీసుకోవాలి" అని మంత్రి సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం సభ తీర్మానాన్ని ఆమోదించింది. అంతకు ముందు ఈ అంశంపై సత్తుపల్లి, పాలకుర్తి ఎమ్మెల్యేలు రాగమయి, యశస్వినిరెడ్డిలు మాట్లాడుతూ మహిళా అధికారులపై దురుసుగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చొప్పదండి, ఖైరతాబాద్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, దానం నాగేందర్ మాట్లాడారు.

## ఇరాన్‌కు అణ్వాయుధం దక్కే ఛాన్సే లేదు: ట్రంప్

ఢిల్లీ: ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని సాధించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఆ దేశం అణ్వస్త్ర తయారీ దిశగా అడుగులు వేయకుండా తాము కఠిన చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే ఆంక్షల రూపంలో వారిని కట్టడి చేశామని ఆయన పేర్కొన్నారు. వాషింగ్టన్‌లో మంగళవారం జరిగిన 'స్టీల్ అక్రాస్ అమెరికా' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. "ఒక దేశం అణ్వాయుధాన్ని సాధించాలని భావించి, ఆ లక్ష్యానికి అత్యంత చేరువగా వెళ్లింది. కానీ, ఇప్పుడు ఆ అవకాశం వారికి లేదు. వారికి అణ్వాయుధం ఎప్పటికీ దక్కదు" అని ఇరాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై విధించిన ఆంక్షలు అత్యంత శక్తిమంతంగా, సమర్థవంతంగా పనిచేశాయని, ఈ స్థాయిలో విజయం లభిస్తుందని ఎవరూ ఊహించలేదని ఆయన అమెరికా సైన్యాన్ని ప్రశంసించారు. సెప్టెంబర్ 11 ఉగ్రదాడుల 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడుల్లో అసువులు బాసిన సుమారు 3 వేల మందిని స్మరించుకుంటూ ట్రంప్ ప్రసంగం సాగింది. ఈ సందర్భంగా వరల్డ్ ట్రేడ్ సెంటర్ సౌత్ టవర్ శిథిలాల నుంచి వెలికితీసిన 16,000 పౌండ్ల ఉక్కు దూలాన్ని ప్రదర్శించారు. ఉగ్రదాడుల సమయంలో ప్రజలను కాపాడే క్రమంలో ప్రాణత్యాగం చేసిన ఫైర్‌ఫైటర్ జెఫ్రీ పలాజో గౌరవార్థం.. కోస్ట్ గార్డ్‌కు చెందిన ఓ నూతన నౌకకు ఆయన పేరు పెట్టనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదే కార్యక్రమంలో 'ది మ్యాన్ ఇన్ ది రెడ్ బందానా'గా గుర్తింపు పొందిన వెల్లెస్ క్రౌథర్‌కు మరణానంతరం అమెరికా అత్యున్నత పౌర పురస్కారం 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్'ను అందజేశారు. ఆయన తరఫున తల్లి అలీసన్ క్రౌథర్ ఈ గౌరవాన్ని స్వీకరించారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై
## మళ్లీ అఘాయిత్యాలు.. ఇద్దరి దారుణ హత్య

ఢిల్లీ: బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు ఆందోళనకరంగా మారుతున్న వేళ.. వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు దారుణ హత్యకు గురయ్యారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉంది. తాజా ఘటనలతో హిందూ మైనారిటీల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్‌లో 45 ఏళ్ల హిందూ స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తా హత్యకు గురయ్యాడు. సోమవారం రాత్రి 8.30 గంటలకు మహాదేవ్‌పూర్ బజార్‌లోని తన నగల దుకాణం నుంచి ఇంటికి బయలుదేరాడు. రాత్రి 9 గంటల సమయంలో దులాల్‌పారా ప్రాంతంలోకి రాగానే కొందరు దుండగులు అతడిని అడ్డుకున్నారు. పదునైన ఆయుధంతో దాడి చేశారు. అనంతరం అతడి వద్ద ఉన్న బంగారం, 7 లక్షల బంగ్లాదేశీ టాకాలను దోచుకుని పారిపోయారు. తీవ్రంగా గాయపడిన దత్తాను కుటుంబ సభ్యులు, స్థానికులు రాజ్‌షాహీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దత్తా మృతి చెందారు. ఇది కేవలం దోపిడీ ఘటనా? మరేదైనా కక్ష ఉందా? అన్నది ఇంకా తేలలేదని మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఓసీ ఒమర్ ఫరూక్ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు. కాక్స్‌బజార్ జిల్లా మహేశ్‌ఖాలీ ఉపజిల్లాలో 45 ఏళ్ల హిందూ మహిళ రాణి సుశీల్ హత్యకు గురైంది. సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో హోనాక్ యూనియన్‌లోని తన ఇంట్లో ఆమె వంట చేస్తోంది. దొంగతనం కోసం ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. అతడిని గమనించిన రాణి కేకలు వేయడంతో ఆమె ముఖాన్ని పట్టుకుని పలుమార్లు కత్తితో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను చకారియా ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటి తర్వాత మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనలకు కొన్ని రోజుల ముందే రంగ్‌పూర్‌లో రిటైర్డ్ హిందూ ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తి, ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు హత్యకు గురయ్యారు. బంగ్లాదేశ్‌లో హిందువులతో పాటు ఇతర మైనారిటీలపై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో తాజా హత్యలు మరింత కలకలం రేపుతున్నాయి.

## తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల
## తేదీలు ఖరారు.. బుక్‌లెట్ విడుదల

తిరుపతి: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఖరారు చేసింది. 2026 సంవత్సరానికి గాను సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఇప్పటి నుంచే ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబరు 15న సీఎం చంద్రబాబు స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పాలకమండలి సభ్యులు బుధవారం తిరుమలలో ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశం సందర్భంగా ఈ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే వాహన సేవలు, ఇతర ముఖ్య కార్యక్రమాల వివరాలను భక్తులకు సులభంగా తెలియజేసేందుకు దీనిని రూపొందించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని స్పష్టం చేశారు. ఉత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా కూడా బ్రహ్మోత్సవాల వివరాలను పంచుకున్నారు. టీటీడీ ప్రకటనతో శ్రీవారి భక్తుల్లో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది.

## ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం
## కీలక ప్రకటన.. కేంద్రానికి మద్దతు

హైదరాబాద్: ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజమానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిపుణుల నుంచి గానీ రవాణా శాఖ దృష్టికి ఎటువంటి సమాచారం రాలేదని మంత్రి తెలిపారు. "ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించి మా వద్ద ఎటువంటి ప్రతికూల నివేదికలు లేవు. అందువల్ల, దీనిపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసే లేదా నియంత్రణ చర్యలు చేపట్టే ఆస్కారం లేదు" అని ఆయన వివరించారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే ఏకీభవించారు. గత జూలైలో కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి సైతం లోక్‌సభలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఇథనాల్ కలిపిన ఇంధనంతోనే నడుస్తున్నాయని, ఇంజన్ వైఫల్యాలపై ఎటువంటి నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదని ఆయన వెల్లడించారు. గతంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్), ఈ20 ఇంధనంలోని అధిక తేమ, క్లోరైడ్ స్థాయిల వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. అయితే, ఈ అంశంపై మరింత ధ్రువీకరణ అవసరమని పేర్కొంటూ తదనంతరం ఆ లేఖను ఉపసంహరించుకుంది. ప్రస్తుతం అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఈ20 ఇంధనం వల్ల వాహనాలకు ఎలాంటి ముప్పు లేదనే అభిప్రాయంతో ఉన్నాయి.

## వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం

మాచవరం: వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధి మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అనే అపవాదు ఉంది. ఆ అపవాదును మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చాక.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. గత ప్రభుత్వంలో నేరాలు ఘోరాలు చేశారు. భూములకు భద్రత ఇవ్వడమే కూటమి ప్రభుత్వం అజెండా. పటిష్టంగా రీసర్వే చేసి.. అత్యుత్తమ టెక్నాలజీతో పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఇచ్చే పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎవరూ మార్చలేరు. ఇప్పటివరకు 36 లక్షల మందికి పాస్ బుక్‌లు ఇచ్చాం... వచ్చే మార్చి లోపు 56 లక్షల మందికి అందజేస్తాం. పాలన అంటే సచివాలయంలో ఉండటం కాదు. ప్రజల వద్దకు వచ్చి కష్టసుఖాలు తెలుసుకొని పాలసీలు తెచ్చి న్యాయం చేయాలి. ఓటు వేసి గెలిపించిన ప్రజలతో మాట్లాడేందుకే నా పర్యటనలు. పేదల సేవలో పునీతమయ్యేందుకు సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలు. ప్రజలంతా గౌరవప్రదంగా జీవించే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది. పీ4 పథకం తెచ్చి పేదలను ఆదుకునే కార్యక్రమం చేపట్టాం. పిల్లలే సంపద.. పిల్లలు లేకపోతే యంత్రాలకు సేవ చేయాల్సి వస్తుంది.

## మళ్లీ అదే సెంటిమెంట్‌తో...
## జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజుల పాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది. ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి. మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.0'తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.

# నల్గొండ బస్‌స్టాండ్‌కు మోక్షం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నూతన బస్టాండ్‌కు మార్గం సుగమం.

నూతన బస్టాండ్ ఏర్పాటుకు చొరవ

చూపిన మంత్రి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్లగొండ బస్టాండ్ బస్సు జరిగింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నూతన బస్టాండుకు మార్గం సుగమం ఏర్పడింది.నల్లగొండ బస్టాండ్ ను ఆధునిక వసతులతో 54 కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్‌గా రెనోవేషన్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నది ప్రభుత్వం.నూతన బస్టాండ్ నిర్మాణానికి 49,280 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా ఏర్పాటు చేయనున్నారు. 32,000 చదరపు అడుగుల బేస్‌మెంట్ పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నారు . వస్తులు మినహాయించి నిర్మాణ వ్యయం సుమారు రూ.54 కోట్లు శాంక్షన్ చేశారు . నూతన బస్టాండ్‌కు సంబంధించిన నమూనా నా భూతో నా భవిష్యత్ అనేలా డిజైన్ చేస్తున్నారు . నల్గొండ కార్పొరేషన్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది . నూతన బస్టాండ్ ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఆధునిక హంగులతో బస్టాండ్ రూపుదిద్దుకోనుండటంతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు.

# విద్యా విధానంలో యోగ బ్రహ్మవిద్యకు స్థానం కల్పించాలి

కేజీ నుంచి పీజీ వరకు యోగను పాఠ్యాంశంగా చేర్చాలి

విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత

పెంపొందించడమే లక్ష్యం

20 మార్కుల పాఠ్యాంశంగా యోగను ప్రవేశపెట్టి క్రియా యోగా

గురువులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

నవాబ్‌పేట్ సత్యం ట్రెడిషనల్ ఆశ్రమంలో క్రియా యోగా--

బ్రహ్మవిద్యపై కీలక కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి ) :** ప్రస్తుత విద్యా విధానంలో యోగకు మరింత సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని బ్రహ్మజ్ఞానభారత్ సంస్థాపక సంకల్పాచార్య పూజ్య శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్ అన్నారు. కేజీ నుంచిపీజీవరకువిద్యార్థులకు యోగ, బ్రహ్మవిద్య, జ్ఞానవిద్యను అందుబాటులోకి తీసుకురావాలనేసంకల్పంతోకార్యక్రమాలనువిస్తృతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.యోగను కేవలం శారీరక వ్యాయామంగా మాత్రమే చూడకుండా.. విద్యార్థుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడే సమగ్ర విద్యగా పరిగణించాలని ఆయన సూచించారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు యోగ సాధనను పరిచయం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానం, ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత వంటి విలువలను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. 20 మార్కుల పాఠ్యాంశంగా యోగవిద్యా సంస్థల్లో యోగ విద్యను ప్రత్యేక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని జ్ఞానానందగిరి మహారాజ్ అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు వారి వయస్సుకు అనుగుణంగా యోగ విద్యను అందించడంతో పాటు, విద్యా పాఠ్య ప్రణాళికలో 20 మార్కుల పాఠ్యాంశంగా యోగను చేర్చాలని ఆయన ప్రతిపాదించారు.గుర్తింపు పొందిన, శిక్షణ పొందిన క్రియా యోగా గురువులను విద్యా సంస్థల్లో నియమించడం ద్వారా ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన యోగ విద్య అందుతుందని, మరోవైపు యోగ రంగంలో నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో యోగ, జ్ఞానవిద్య కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.సత్యం ట్రెడిషనల్ ఆశ్రమంలో ఘన స్వాగతంఈ సంకల్పంలో భాగంగా నవాబ్‌పేట్ గ్రామంలోని సత్యం ట్రెడిషనల్ ఆశ్రమాన్ని శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్ సందర్శించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు, క్రియా యోగా సాధన, సహజ జీవన విధానం, ఆధ్యాత్మిక సాధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆశ్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న గురూజీ డాక్టర్ సత్యం స్వామీజీ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జ్ఞానానందగిరి మహారాజ్‌తో పాటు ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్స్ రామ్--లక్ష్మణ్ గార్లను మంగళతోరణాలతో స్వాగతించి, పుష్పమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సత్యం ట్రెడిషనల్ ఆశ్రమం ప్రత్యేకతలను, అక్కడ కొనసాగుతున్న క్రియా యోగా సాధన, సహజ జీవన విధానం,ఆధ్యాత్మికకార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలను డాక్టర్ సత్యం స్వామీజీ వివరించారు.క్రియా యోగా సాధనతో ప్రశాంత అనుభూతిఆశ్రమంలో శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్, రామ్--లక్ష్మణ్ క్రియా యోగా సాధనలో పాల్గొన్నారు. యోగ సాధన అనంతరం వారు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన అనుభూతిని పొందినట్లు తెలిపారు. అనంతరం వారు ఒక రాత్రి సత్యం ట్రెడిషనల్ ఆశ్రమంలోనే బస చేశారు.ఆశ్రమంలో సహజసిద్ధంగా పండించిన పంటలను స్వీకరించడంతో పాటు సహజ ఆహారంతో కూడిన భోజనాన్ని తీసుకున్నారు. ప్రకృతికి దగ్గరగా, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఆచరణలో చూపించే విధంగా ఆశ్రమంలో కొనసాగుతున్న కార్యక్రమాలను వారు ఆసక్తిగా పరిశీలించారు.కడం ప్రాజెక్ట్ ప్రాంత సందర్శనఅనంతరం గురూజీ డాక్టర్ సత్యం స్వామీజీ, శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్, రామ్--లక్ష్మణ్‌లతో కలిసి ఆశ్రమానికి సమీపంలో ఉన్న కడం ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ ప్రత్యేకతలు, పరిసర ప్రాంతాల్లోని ప్రకృతి అందాలను స్వామీజీ వారికి దగ్గరుండి వివరించారు.ప్రకృతి, యోగ సాధన, సహజ జీవన విధానం పరస్పరం అనుసంధానమై ఉంటాయని, ప్రకృతితో మమేకమయ్యే జీవన విధానం శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా దోహదపడుతుందని ఈ సందర్భంగా చర్చించారు.సత్యం స్వామీజీ సేవలను అభినందించిన జ్ఞానానందగిరి మహారాజ్సత్యం ట్రెడిషనల్ ఆశ్రమం ద్వారా క్రియా యోగా, సహజ జీవన విధానం, ఆధ్యాత్మిక సాధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు గురూజీ డాక్టర్ సత్యం స్వామీజీ చేస్తున్న కృషిని శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్ అభినందించారు.యోగాన్ని కేవలం వ్యక్తిగత సాధనగా మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, సానుకూల ఆలోచనా విధానం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.విద్యావేత్తలు, యోగా గురువులు కలిసి ముందుకు రావాలివిద్యా రంగంలో యోగ--బ్రహ్మవిద్యను విస్తృతంగా తీసుకెళ్లేందుకు విద్యావేత్తలు, క్రియా యోగా గురువులు, విద్యా సంస్థలు, సామాజిక సేవా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని జ్ఞానానందగిరి మహారాజ్ పిలుపునిచ్చారు.పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు యోగ సాధన, ధ్యానం, జ్ఞానవిద్య వంటి అంశాలను పరిచయం చేయడం ద్వారా వారి వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి, ఆందోళన, ఏకాగ్రత లోపం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు కూడా యోగ, ధ్యానం ఉపయోగపడతాయని పేర్కొన్నారు."యోగ ప్రతి విద్యార్థికి.. జ్ఞానం ప్రతి ఇంటికి""యోగ ప్రతి విద్యార్థికి --- జ్ఞానం ప్రతి ఇంటికి --- బ్రహ్మవిద్య ప్రతి తరానికి" అనే లక్ష్యంతో విద్యా విధానంలో యోగకు సముచిత స్థానం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్ కోరారు.భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా, క్రమశిక్షణతో, మానసికంగా దృఢంగా, విలువలతో ఎదగాలంటే విద్యతో పాటు యోగ, జ్ఞానవిద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువతలో యోగపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తామనితెలిపారు.ఈకార్యక్రమంలో సత్యం ట్రెడిషనల్ ఆశ్రమం ట్రెజరర్ మేడి చంద్రశేఖర్, సామాజిక కార్యకర్త ఛ. రాజేష్ ఛత్రపతి, క్రియా యోగా భక్తులు, యువత, ఆశ్రమ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ అడుగుజాడల్లో నడవాలి

## శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్

ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్- 9: లోకల్ గైడ్:** తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) వేడుకలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పారస్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలోని అన్యాయాలను, అక్రమాలను తన కలం బలం ద్వారా ఎండగట్టిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాచైతన్యమే ఊపిరిగా జీవించిన కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని, ఆయన చూపిన బాటలో, అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## దళిత అసెంబ్లీ స్పీకర్ ని ఉద్దేశిస్తూ అవమానకరంగా,జుగుప్సాకరమైన పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పై చట్టప్రకారం ఖఠిన చర్యలు తీసుకోవాలి .

స్పీకర్ కి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.

బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ , కేటీఆర్ లు కూడా దళిత జాతికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిజెపి ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ డిమాండ్ చేశారు. దళిత జాతికి చెందిన స్పీకర్ ని అవమానించడం అంటే మొత్తం దళిత సమాజాన్ని అవమానించడమే అని తెలియజేస్తూ ఇలాంటి సంఘటనలు జరగడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్యగా భావిస్తున్నమంటూ, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య,వి రాములుతో కలిసి హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు.తెలంగాణ వైతాళికుడిగా ఆయన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని,తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా చివరి శ్వాస వరకు జీవించాడని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి తెలంగాణ భాషా దినోత్సవంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని,తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తు ఆదర్శంగా నిలిచారని అన్నారు.బహు బాషా కోవిదులు అని,కవిగా,రచయితగా తెలుగుతో పాటు వివిధ భాషలలో హ్యూమన్ రైట్స్,కుల వివక్ష లేని సమాజంపై రచనలు చేశారని తెలిపారు.మహనీయుల ఆశయాలను కొనసాగిస్తు ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్ పాండే,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** తెలంగాణ ప్రజాకవి,సాహితీవేత్త,సామాజిక చైతన్యవాది కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు ఆయన కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు కాళోజి తన రచనలు,కవిత్వం ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించారని,ప్రజల సమస్యలను తన సాహిత్యం ద్వారా నిర్భయంగా వ్యక్తం చేసిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు.సమాజంలో సమానత్వం,న్యాయం,మానవతా విలువల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.కాళోజి సాహిత్యం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని తెలిపారు.ప్రజాసేవలో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బంది కూడా ప్రజల పట్ల బాధ్యతాయుతంగా,మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.

# సెప్టెంబర్ 10న పిఆర్సి, పెండింగ్ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనకు సిఐటియు మద్దతు.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో 206 సంఘాలు ఐక్యంగా వేతన సవరణ కోసం ఆందోళన చేస్తున్నారు. 13.31 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు పెన్షనర్లు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు రెండున్నర సంవత్సరాలుగా పిఆర్సి, పెండింగ్ డిఏలు, పెండింగ్ బిల్లులు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం ఆందోళనలు చేస్తున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ సెప్టెంబర్ 10న తలపెట్టిన ఛలో హైదరాబాద్ పిలుపుకు సిఐటియు నల్లగొండ జిల్లా అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కార్యదర్శి ఎండి సలీం లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులకు హామీ యిచ్చారని గుర్తు చేశారు. 2023 జూలై నుండి అమలు చేయవల్సిన పిఆర్సి పై అతీగతి లేదు. 9 పెండింగ్ డిఏలలో 3 మాత్రమే యిచ్చి చేతులుదులుపు కున్నారు. 6 డిఏలు పెండింగ్లో ఉన్నాయి. రిటైరైన ఉద్యోగులకు కూడా డబ్బులు యివ్వకపోవడంతో జీవిత కాలం సర్వీసు చేసి బకాయిలు చూడకనే కన్ను మూసిన వారెందరో ఉన్నారని అన్నారు. నెలకు రూ.700 కోట్లు ఇస్తామని అమలు చేయలేదు. పెండింగ్ బిల్లుల కోసం ఉద్యోగుల డిమాండ్ మేరకు నెలకు 2000 కోట్లు విడుదల చేయాలని కోరారు.కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తున్నారు. 2021 జూన్ జిఓ 60 ద్వారా సవరించిన వేతనాలు 5 సం॥లు గడిచినా పెంచడం లేదు. లక్షల మంది తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సమాన పనికి సమాన వేతనం యివ్వాలని సుప్రీంకోర్టు 2018లోనే తీర్పుయిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సుమారు మూడు లక్షల పైగా సీపీఎస్ ఉద్యోగులు ఉన్నారని వీరి కోరిక ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేసి. సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగుల ఆరోగ్య పథకం కూడా ప్రభుత్వమే ఉచితంగా అమలు చేయాలి. కానీ ప్రతి ఉద్యోగి జీతంలో వాటా విధానంతో జీతంలో 1.5% చొప్పున కట్ చేయడం అన్యాయం. ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిధిలోకి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా తీసుకురావాలని కోరుతున్నాం. ఐసిడిఎస్, మధ్యాహ్న భోజనం, ఐకెపి, ఎన్హెచ్ఎం, ఉపాధి హామీ లాంటి స్కీంలలో పనిచేసే వారికి వేతన సవరణ వెంటనే చేయాలని, యూనివర్సిటీలు, స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ మున్సిపల్ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత, పేస్కేల్ ఇచ్చి వేతన సవరణ చేయాలని కోరారు. గత ప్రభుత్వం 2021లో అందరికీ 30 శాతం వేతనాలు పెంచింది కానీ హెచ్ఎస్‌పి వీరికి ఇవ్వడం లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని అమలు చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికై జెఏసి తలపెట్టిన సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

ఆమనగల్లు లో ఎమ్మెల్సీల దిష్టిబొమ్మ దహనం

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన



**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 9:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమనగల్లు లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ఎమ్మెల్సీల దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ పదవికి అవమానకరమని అన్నారు. శాసనసభ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో విమర్శలు చేయాలని, వ్యక్తిగతంగా లేదా కులపరంగా అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలు తమ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, జిల్లా నాయకులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు దావా ధనుంజయ, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, శ్రీధర్‌రెడ్డి, రాగ్య నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, గాజుల సురేష్, అబ్దుల్ అలీమ్, వగ్గు మహేష్, కండె సాయి, సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఫరీద్, శ్రీను నాయక్, దేవరశెట్టి మహేష్, నాజర్, కుమార్‌గౌడ్, రఫీ, ఫిరోజ్, శివ, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే ప్రారంభోత్సవంలో ఇమ్మడి తిరుపతిరావు

సాయి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 9, లోకల్ గైడ్ న్యూస్ :** గుంపెల్లగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకుడు గూగులోతు సాయి నూతనంగా కొనుగోలు చేసిన డీజేను బుధవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ముఖ్య అతిథిగా హాజరై డీజేను ప్రారంభించి, సాయి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన డీజే వ్యాపారం మంచి అభివృద్ధి సాధించి, సాయి కుటుంబానికి ఆర్థికంగా మరింత తోడ్పాటును అందించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. కష్టపడి పనిచేస్తూ తమ రంగంలో రాణించాలని సాయి దంపతులకు సూచించారు. అనంతరం సాయి దంపతులు అతిథులు, గ్రామ పెద్దలు, నాయకులు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుంపెల్లగూడెం సర్పంచ్ గూగులోతు కృష్ణవేణి, వీరబాబు, సైదులు, సోమ్లా నాయక్, లక్ష్మ నాయక్, చక్రం, ఉపసర్పంచ్ కేతిమాల సుధాకర్, జర్నలిస్టు బోడా అశోక్, కే. సురేష్, షరీఫ్ రంగా తదితరులు పాల్గొని సాయి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సూధనపల్లి పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం...




**లోకల్ గైడ్ సెప్టెంబర్ 9 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సూధనపల్లి లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్ )అయిన శ్రీ ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈరోజు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని తెలంగాణ అంతటా జరుపుకకుంటాము. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పద్య పఠన పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎండి .అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి.శుభ, కే. సారంగం ,ఏ .ప్రగతి,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ రేఖ మాధవి, ఆయా నీలం వాసవి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమశెట్టి ధనమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

## వినతిపత్రం అందించిన సర్పంచ్ ప్రవీణ్ నాయక్

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం

15 రోజులుగా నీరులేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

కొత్త బావికి మోటార్, పైప్‌లైన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి

గ్రామ ప్రజల తాగునీటి కష్టాలను వివరించిన సర్పంచ్.




**లోకల్ గైడ్ సెప్టెంబర్ 9 బయ్యారం :** బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో భూ రీ-సర్వే పర్యవేక్షణకు వచ్చిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ కలిసి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ గ్రామంలో గత 15 రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి కోసం గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామంలో కొత్తగా తవ్వించిన బోరు బావికి మోటార్, పైప్‌లైన్ మంజూరు చేసి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేయాలని సర్పంచ్ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల సురేష్, బుర్ర దుర్గారావు ధనసరి భద్రయ్య, బోడ సాయి కృష్ణ, పుల్లూరి బాలరాజు , రాచమల్ల మహేష్ ,భూక్య బాలకృష్ణ, దేశనీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలనపై ఇంటింటి ప్రచారం



**సత్తుపల్లి మండలం, సెప్టెంబర్ 9: లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమల ఆనందబాబు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కొత్తూరు గ్రామ సర్పంచ్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తాత మధుల దిష్టి బొమ్మల దహనం..

శాసన సభాపతి పై లకారం తో బూతూ పురాణం ఆడిన

తాత మధు , నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలి..

బిఆర్ఎస్ నేతల గుండా ఇజం దళితులపై దౌర్జన్యం దాడులు వెంటనే ఆపాలి..

బొట్టు శ్రీను ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా నాయకులు.





**లోకల్ గైడ్ న్యూస్ 09 కొందుర్గ్** : రంగారెడి జిలా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బొట్టు శ్రీను ఆధ్వర్యంలో కొందుర్గ్ మండలంలోని రేగడి చిక్కమద్రి గ్రామంలో ఎమ్మెల్సీ తాత మధు, నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి దిష్టి బొమ్మల ఊరేగింపు నిర్వహించి దహనం చేశారు అనంతరం ఆయన. మాట్లాడుతూ .తెలంగాణ శాసన సభాపతి పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ లు చేసిన అనుచిత వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాల్సి మాజీ సీఎం కెసిఆర్ కు మతి భ్రమించి ఆపార్టీ. నాయకులతో అబద్ధపు మాటలతో ప్రజా ప్రభుత్వం పై సిఎం రేవంత్రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆది మానుకోవాలని చాలా ఘాటుగా స్పందించారు ఒక దళితుడు శాసన సభపతి అని కనీస జ్ఞానం లేకుండా బూతూ మాటలు తిట్టిన తాత మధు,,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాసన మండలి సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని ఆయన. తెలిపారు.....ఈకార్యక్రమంలో బొట్టు శ్రీను ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా, కంటెస్టెంట్ సర్పంచ్ నరసింహ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి,బాల్రెడ్డి, పామెన కుమార్,బి కుమార్, టి శ్రీనివాస్ రెడ్డి,పి జంగయ్య, బి మహేందర్, పి చిన్న జంగయ్య, మాన్క జంగయ్య,టి నర్సింలు ,టి శివ కుమార్ రెడ్డి, మల్లయ్యా.పి.జంగమ్మ, భాగ్యమ్మ, డిఅమృత,సత్యమ్మ,అండాలు,గ్రామ పెద్దలు మహిళలుకార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు...

## కాళోజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 9** : మహబూబాబాద్ జిల్లా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలి ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరై, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాకవి కాళోజీ తెలంగాణ ఆత్మను, ప్రజల జీవనాన్ని, సామాజిక స్పృహను తన కవిత్వంలో ప్రతిబింబించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలుగు మాత్రమే కాకుండా ఉర్దూ, హిందీ, మరాఠీ, ఆంగ్లం, తదితర భాషల్లో కూడా కవితలు రచించిన బహుభాషా కోవిదుడిగా కాళోజీ నిలిచారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజా కవిగా కాళోజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాళోజీ చేసిన కృషి అందరికీ ఆదర్శమని అన్నారు. కాళోజీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1992లో పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిందని గుర్తు చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా సేవలందించిన కాళోజీ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. జీవితాంతం మానవతా విలువలను ఆచరించిన కాళోజీ, మరణానంతరం కూడా తన అవయవాలను దానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కాళోజీ ఆశయాలు, మానవతా దృక్పథం, సామాజిక న్యాయం కోసం చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధికారులు, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పోల్టికల్ డ్రామా

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



**నారాయణపేట సెప్టెంబర్ 9 :** రాష్ట్రంలో అధికార పక్షం గా కాంగ్రెస్,ప్రధాన ప్రతిప క్షంగా బి ఆర్ ఎస్ పూర్తిగా విఫలమై ప్రజల దృష్టి మళ్లించేందుకు ఒకరిపై మరొకరు దాడులు చేసు కుంటు పాల్టికల్ డ్రామా ఆడుతున్నాయని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.అసెంబ్లీ వేదికగా లొసుగులు ఎక్కడ బయట పడతాయోనాని రెండు పార్టీలు ఉద్దేశపూర్వకంగా సభా సమయాన్ని వృదా చేస్తున్నాయని మండిపడ్డా రు.రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని 22 ఏ నిషేధిత జాబితాలో పాటు విద్యార్థుల ఫీజు రీయింబ ర్స్మెంట్,ఉద్యోగుల సమస్యలు,సాగునీటి సమస్య, కరెంటు సమస్య ఇలా అనే క సమస్యలు ఉన్నాయని వాటిపై చర్చించి పరిష్కరిం చాల్సిన బాధ్యత అధికార ప్రతిపక్షాలపై ఉందన్నా రు.కానీ బాధ్యతను మరిచి రాజకీయ డ్రామా ఆడుతూ ప్రజలను మోసం చేస్తు న్నాయని అన్నారు.మీరు మీరు ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పొడుకుంటున్నా ప్రజలు అన్ని గమనిస్తున్నా రని రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు.

ఫోటో రైట్ అప్:1.నందు నామాజీ

# మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి....

డ్రగ్స్ నిర్మూలనకై కఠినంగా వ్యవహరిస్తాం...

సిపి అంబర్ కిషోర్ ఝా..





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)** : మందమర్రి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,మహిళల భద్రత,ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీసు అధికారులను ఆదేశించారు.బుధవారం సిపి మందమర్రి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్,ఏసీపీ కిరణ్ కుమార్,సిఐ పి రమేష్ లు సిపికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి,పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచడంతో పాటు వాటికి సంబంధించిన వివరాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి,అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు,పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన ఫైళ్లు పరిశీలించారు.దర్యాప్తు పురోగతి,కేసుల ప్రస్తుత స్థితి,నిందితుల అరెస్టులు,పెండింగ్‌లో ఉన్న కేసులు,పెండింగ్ కారణాలను సిఐని అడిగి తెలుసుకున్నారు.నేరాల దర్యాప్తులో ఆధునిక పద్ధతులు,సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మందమర్రి సర్కిల్ అత్యంత కీలకమైన ప్రాంతమని మందమర్రి విస్తృతమైన పట్టణ ప్రాంతం కావడంతో పాటు రామకృష్ణాపూర్ పట్టణ శివారు ప్రాంతాలు,కాసిపేట,దేవాపూర్ ప్రాంతాలు దూరంగా ఉండటం,మారుమూల గిరిజన ప్రాంతాలు కూడా ఉండటంతో పోలీసులకు ప్రత్యేక సవాళ్లు ఉన్నాయని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా,స్నేహపూర్వకంగా వ్యవహరించి,చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని సూచించారు.ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే విధంగా పోలీసింగ్ ఉండాలని,ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరియు భరోసా పెంపొందించాలని తెలిపారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,షీ టీమ్స్,మహిళా పోలీసు సిబ్బంది కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు.సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటు కార్మికులు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గంజాయి,డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల వినియోగం,అక్రమ రవాణా,విక్రయాలను అరికట్టడంలో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.సర్కిల్ పరిధిలో నమోదైన ప్రాపర్టీ నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్నందుకు సిఐ,పోలీసు సిబ్బందిని సిపి అభినందించారు.

## గణేష్ ఉత్సవాలు ప్రజల భద్రతకు సమగ్ర చర్యలు తీసుకోవాలి: కామన్ ప్లాట్‌ఫామ్



**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్, జీహెచ్ ఎం సి, అగ్నిమాపక , విద్యుత్ శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కామన్ ప్లాట్ ఫామ్ సంస్థ ప్రతినిధి క్రాంతి వర్మ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు మండపాలను సందర్శిస్తారని ఈ నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.పోలీస్ శాఖకు ప్రధాన విజ్ఞప్తులు...గణేష్ మండపాలను ముందుగానే తనిఖీ చేయడం, సున్నితమైన, రద్దీ ప్రాంతాలను గుర్తించడం, సాయంత్రం రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచడం, మండపాల వద్ద సీసీటీవీ లు ఏర్పాటు చేయడం, అత్యవసర వాహనాలకు మార్గాలు అందుబాటులో ఉంచడం, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడడం, నిర్వాహకులు--భక్తులు--స్థానిక ప్రజల మధ్య ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.జీహెచ్ఎంసి కి విజ్ఞప్తులు...గణేష్ మండపాలు, తాత్కాలిక పందిళ్లను ముందుగానే తనిఖీ చేయాలని, రోడ్లు, ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీలు, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.అలాగే మండపాల పరిసరాల్లో పారిశుధ్యం, చెత్త తొలగింపు, తాగునీరు, అన్నదానం కార్యక్రమాల్లో పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో కూడా పారిశుధ్యం, ప్రజల రద్దీ నియంత్రణ అవసరమైన పౌర సదుపాయాలు కల్పించాలని కోరారు.అగ్నిమాపక శాఖకు వినతి...తాత్కాలిక పందిళ్ల నిర్మాణ స్థిరత్వం, విద్యుత్ కనెక్షన్లు, జనరేటర్లు, డీజిల్/ఇంధన నిల్వలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర మార్గాలు తదితర అంశాలను ముందుగానే తనిఖీ చేయాలని కోరారు. అన్నదానం, వంట ప్రాంతాల్లో ప్రత్యేక అగ్ని భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రధాన మండపాలు, నిమజ్జన మార్గాలకు ఫైర్ ఇంజిన్లు చేరుకునేలా మార్గాలను ఖాళీగా ఉంచాలని కోరారు. విద్యుత్ శాఖకు కూడా ప్రత్యేక వినతిరాజేంద్రనగర్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులకు కూడా వినతిపత్రం సమర్పించి, గణేష్ మండపాలు, తాత్కాలిక విద్యుత్ ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేయాలని కోరడం జరిగిందన్నారు. ఓవర్‌లోడ్ కనెక్షన్లు, నాసిరకం/అసురక్షిత వైరింగ్, తాత్కాలిక కనెక్షన్లు, జనరేటర్లు విద్యుత్ పరికరాల వినియోగం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించాలన్నారు. అవసరమైన చోట సురక్షిత విద్యుత్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల సమన్వయం అవసరంగణేష్ ఉత్సవాలు ఒక్క శాఖకు సంబంధించిన కార్యక్రమం కాదని, పోలీస్, ట్రాఫిక్, జీ హెచ్ ఎం సి ఫైర్ సర్వీసెస్, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు పూర్తి భద్రత కల్పించగలమని క్రాంతి వర్మ అన్నారు.ప్రతి ప్రధాన గణేష్ మండపం వద్ద అత్యవసర రక్షణ చర్యలు తీసుకొనేందుకు సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్ల బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. గణేష్ ఉత్సవాలు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీక అన్నారు. ఈ ఉత్సవాలు ఆనందంగా జరగడంతో పాటు ఒక్క ప్రమాదం కూడా జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి అధికార యంత్రాంగం, మండప నిర్వాహకుల బాధ్యత" అని క్రాంతి వర్మ పేర్కొన్నారు. ప్రజల భద్రతను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని సంబంధిత శాఖలు నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ అత్యవసర స్పందన వ్యవస్థను అమలు చేయాలని క్రాంతి వర్మ కోరారు.

## 70 వ రోజుకు చేరిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 9:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 70వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది.లయన్ శ్రీకాంత్ తన జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేశారు.స్థానిక సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు దారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:2 .అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్లక్ష్యం.పట్టించుకోని ప్రభుత్వం

ఏ బి వి పి



నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రి,మెడికల్ కాలేజీలో నిర్లక్ష్యం రాజ్యమేలుతున్న దని పట్టించుకునే నాథుడు లేదని ఏబివిపి నారాయణ పేటజిల్లా కన్వీనర్ సతీష్ అన్నారు.బుధవారం ఆస్పత్రి,మెడికల్ కాలేజీ సమస్యలపై జిల్లా విద్యాధికారి కి వినతి ప త్ర ం సమర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్న అధిక వసూళ్లను అరికట్టాలని,ఎం ఎల్ టి,పారామెడికల్ విద్యార్థుల క్లినికల్ శిక్షణ ఫీజులపై చర్యలు తీసుకో వాలని కోరారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సింగ్, ఇతర వైద్య సిబ్బంది కొరతతో పాటు మందులు, వైద్య పరికరాలు, ల్యాబ్ ఇతర మౌలిక సదుపాయాల కొర త కారణంగా పేద ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందడం లేద న్నారు. దీంతో వారు తప్ప నిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తు న్నారన్నరు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో స్కానింగ్, రక్త పరీక్షలు, ఇతర డయాగ్నస్టిక్ టెస్టు లు, మందులు చికిత్సల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ప్రజల ఆవేదన చెందుతున్నారని అన్నారు. దీనివల్ల పేద మధ్యతరగతి కుటుంబాల పై తీవ్ర ఆర్థిక భారం పడు తోందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారాలపై అధికారులు ప్రత్యేక పర్య వేక్షణ చేపట్టి, నిబంధన లకు విరుద్ధంగా అధిక వసూళ్లు జరుగుతున్న ట్లయితే తగిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.ఎం ఎల్ టి ఇతర పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు క్లినికల్ శిక్షణ కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చినప్పుడు, +.వా.వీం.చీశీ.258 ప్రకారం నిర్ణయించిన వేయి రూ. ఫీజుకు బదులుగా 4 వేల నుంచి 10వేల వరకు వసూలు చేస్తున్నట్లు విద్యార్థులు మా దృష్టికి తీసుకువచ్చారనీ తెలిపారు. దీనిపై తక్షణమే విచారణ జరిపి, నిబంధన లకు అనుగుణంగా మాత్ర మే ఫీజు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంశాలపై తక్షణ మే విచారణ జరిపి, ప్రజ లు ,విద్యార్థులకు న్యాయం చేయాలనీ కోరారు.లేకపోతే ఏ బివిపి ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, నరేష్, నితిన్, అమర్, అనిల్, అక్షిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.జిల్లా వైద్యాధికారి కి వినతి పత్రం ఇస్తున్న ఏ బివి పి నాయకులు

## ప్రజల గొంతుకాగా నిలిచిన కాళోజీ నారాయణరావుఎస్పి వినీత్



**నారాయణపేట సెప్టెంబర్ 9 :** తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయ ణరావు చేసిన సేవలు చిర స్మరణీయమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.కాళోజీ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కాళోజీ చిత్రపటానికి ఎస్పీ డాక్టర్ వినీత్ పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూతెలంగాణ భాషా పరిరక్ష ణకు కాళోజీ విశేషంగా కృషి చేయడంతో పాటు, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని నింపిన మహా నీయుడు కాళోజీ నారాయ ణరావు అని కొనియాడా రు. తెలుగు సాహితీ రంగా నికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ ప్రాంతంలోని కవులు, రచయితలకు ఆయన ఒక దార్శనికుడిగా, స్ఫూర్తిదాతగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, ఆకాంక్షలు, సామాజిక పరిస్థితులను తన రచనల ద్వారా ప్రతిబింబించిన గొప్ప ప్రజాకవి అని కొని యాడారు. ఆయన సాహి త్యం ప్రజల్లో చైతన్యాన్ని నింపడమే కాకుండా, సమాజంలోని అన్యాయా లు, అసమానతలు, అణచివేతలపై ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించిందని అన్నారు. భారతదేశ అత్యున్నత పౌర పుర స్కారమైన పద్మవిభూషణ్తో సత్కరించబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలు, స్ఫూర్తిని ప్రజ లు కొనసాగించాలని ఆయ న కోరారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహే ష్, ఆర్ ఐ విజయభాస్కర్, ఆఫీస్ సూపర్డెంట్ శ్యామ్ సుందర్ రాజు,ఆర్ ఎస్సై లు లు శివ శంకర్, శ్వేత, శివయ్య, పోలీసు సిబంది తది తరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.నివాళులు అర్పించిన ఎస్పి.

## వినాయక మంటపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

ఎస్సై అశోక్ బాబు



**నారాయణపేట సెప్టెంబర్ 9 :** మాగనూరు మండలంలో వినాయక చవితి సందర్భం గాగణేష్ మండపాలు ఏర్పాటు చేయబోయే నిర్వాహకులు తమ మండ పాల పూర్తి వివరాలనుhttps://police-portal.tspolice.gov.in/index.htm తెలంగాణ పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసు కోని అనుమతి పొందాలని మాగనూరు ఎస్ఐ అశోక్ బాబు కోరారు.నమోదు చేసిన వివరాల కాపీని మాగనూరు పోలీస్ స్టేషన్ లో అందజేయాలని సూచిం చారు. మండపాల వివరా లు ముందస్తుగా పోలీసు లకు అందించడం ద్వారా అవసరమైన పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయడంతో పాటు మండప నిర్వాహ కులతో భద్రతా చర్యలు, నిమజ్జనం, ట్రాఫిక్ తదితర అంశాలపై ముఖ్యమైన సమాచారాన్ని సకాలంలో పంచుకునేందుకు వీలవు తుందని తెలిపారు. వినా యక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియు తంగా నిర్వహించేందుకు మండప నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరిం చాలని ఎస్ఐ అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు.

ఫోటో రైట్ అప్:5. ఎస్సై.అశోక్ బాబు

## ఎస్ ఐ ఆర్ నోటీసులకు సమాధానం ఇచ్చి ఓటును సురక్షితం చేసుకోండి

సర్ జిల్లా కన్వీనర్ కే.శ్రీనివాస్



**నారాయణపేట సెప్టెంబర్ 9 :** ఓటు తోనే ప్రజా స్వామ్య పరిరక్షణ సాధ్య మని సర్ బిజెపి జిల్లా కన్వీనర్ కే.శ్రీనివాసులు ఒక ప్రకటనలోపేర్కొన్నారు.ఎన్నికల సంఘం ప్రకటించిన ముసాయిదా ఓటర్ లిస్టు లో మీ పేరు లేకున్న పూర్తి వివరాలు ఇవ్వని వారికి ఎన్నికల సంఘం నోటీసు ఇచ్చి గత నెల 27 నుంచి విచార ణ జరుపుతుందని తెలిపారు.నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరు పూర్తి వివ రాలతో బి ఎల్ ఓ లకు సమాధానం ఇవ్వా లని సూచించారు. నోటీ సులకు సమాధానం ఇచ్చి ఓటును సురక్షితం చేసుకో వాలని కోరారు.అందుకు బిజెపి నాయకులు అందు బాటు లో ఉంటారని ఇది అందరి బాధ్యతగా గుర్తిం చాలని పిలుపు నిచ్చారు.

ఫోటో రైట్ అప్: 6.కేంచే.శ్రీనివాస్

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy


## దళితులు నడిచారని పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించడమే. కాంగ్రెస్ పార్టీ మైలర్దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎన్. ధనుంజయ్.



**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్ సమీపంలో దళితులు నడిచారని పేర్కొంటూ బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేయడం అత్యంత అవమానకరమైన, అమానవీయమైన చర్య అని, ఈ ఘటనను దళిత సమాజం తీవ్రంగా ఖండిస్తోందని కాంగ్రెస్ పార్టీ మైలార్దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు నత్తి ధనుంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించినా, ఒక సామాజిక వర్గానికి చెందిన ప్రజలు నడిచిన ప్రదేశాన్ని 'శుద్ధి' చేయాడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇది కేవలం దళితులనే కాదు, భారత రాజ్యాంగం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించే చర్యగా మేము భావిస్తున్నామన్నారు . దళితులు ఈ దేశ పౌరులు వారికి ఎక్కడ నడవాలి, ఎక్కడ నిలబడాలి అనే హక్కులను ఎవ్వరూ ప్రశ్నించలేరన్నారు. 'దళితులు నడిచినందుకు శుద్ధీకరణ' వంటి కార్యక్రమాలు సామాజిక సమానత్వానికి పూర్తిగా విరుద్ధమన్నారు. ఇలాంటి చర్యలను ఖండించకుండా ప్రోత్సహిస్తే దళితుల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న వైఖరి ఏమిటి కుల వివక్షకు వ్యతిరేకంగా పార్టీ స్పష్టమైన విధానం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆ పార్టీ నాయకత్వంపై ఉందన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా సహించేది లేదని, రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులను కాపాడేందుకు దళిత సమాజం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడుతుందని స్పష్టం చేస్తున్నాము. కుల వివక్షకు తావులేని సమాజం కోసం, సమానత్వం కోసం, దళితుల ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని పిలుపునిచ్చారు.

## స్నేహ పౌల్ట్రీ ఫారం నిర్మాణాన్ని వెంటనే ఆపాలి

కలెక్టరేట్ ముందు గ్రామస్తుల ధర్నా.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** పెద్దవూర మండలం చింతపల్లి గ్రామంలో 50 వేల సామర్థ్యం గల స్నేహ పౌల్ట్రీ ఫారం నిర్మాణాన్ని వెంటనే ఆపాలని, నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, పౌల్ట్రీ ఫారం నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు సుంకిరెడ్డి సంజీవరెడ్డి, కున్ రెడ్డి నాగిరెడ్డి లు డిమాండ్ చేశారు.బుధవారం పౌల్ట్రీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ముందు గ్రామ ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ, పొల్యూషన్ బోర్డ్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దవూర మండలం చింతపల్లి గ్రామం లో 50 వేల సామర్థ్యం గల స్నేహ పౌల్ట్రీ ఫారం ను నిర్మిస్తున్నారని దీని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.చింతపల్లి గ్రామానికి అతి దగ్గరలో నిర్మిస్తున్నారని దీని ప్రక్కనే ప్రధాన నీటి వనరైన చెరువు ,400 కుటుంబాలు జీవించే రెండు గిరిజన తండాలు, లక్షలాది ఎకరాలకు సాగునీరు తాగునీరు అందించే నాగర్జున సాగర్ ఎడమ కాలువ ఉందని ఇంత ప్రశాంతమైన వాతావరణాన్ని పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ గ్రామసభ పెట్టకుండా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా అందరి వార్డు మెంబర్లను అభిప్రాయాలు తెలుసుకోకుండా అనుమతులు ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఈ పౌల్ట్రీ ఫారం వలన ఈగలు దోమలు వాసన వస్తాయని అనేక జబ్బులు వస్తాయని ప్రజల్లో తీవ్రమైనటువంటి అనుమానాలు భయాందోళనలు ఉన్నాయని ప్రజల ఆందోళనను పట్టించుకోకుండా నిర్మాణాన్ని వేగవంతం చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలందరూ రాజకీయాలకతీతంగా ఈ పౌల్ట్రీ ఫారం ను వ్యతిరేకించాలని కోరారు.పంచాయతీ పాలకవర్గంతో సహా అధికారులు ఇచ్చిన అన్ని అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే గ్రామ సభ జరిపి, గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని జరపాలని కోరారు. ఈ పౌల్ట్రీ నిర్మాణం ఆపేవంతవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి, ఉప సర్పంచ్ జానపాటి ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ఏడుకొండలు,జంగయ్య, కట్టబోయిన వెంకటేశ్వర్లు కట్టిపోయిన నరేష్ పరమేష్ జి లింగయ్య బి అశోక్, సిహెచ్ రమేష్, ఒలికి మౌనిక, నీతమ్మ వెంకటమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నియోజకవర్గానికి సరస్వతి కాలువ నీరు విడుదల చేయాలని కూచాడి శ్రీహరి రావు విజ్ఞప్తి



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ :** నిర్మల్ నియోజకవర్గ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎస్సారెస్పీ సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయాలని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు గారు కోరారు. ఈ విషయాన్ని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో ఫోన్‌లో మాట్లాడి నిర్మల్ నియోజకవర్గానికి సరస్వతి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సంబంధిత అధికారులను ఆదేశించి, సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించి నీటి విడుదలకు చర్యలు చేపట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి కూచాడి శ్రీహరి రావు గారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచాడి శ్రీహరి రావు గారితో పాటు లక్ష్మణ్‌చందా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రో నరేశ్ రెడ్డి గారు, మామడ మాజీ్గ్రూజ మొహమ్మద్ రఫీ గారు, మామడ మాజీ సర్పంచ్ బాపయ్య గారు మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 9 :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు బుధవారం పెన్ గంగా భవన్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, అధికారులు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ ప్రజానీకానికి అర్థమయ్యేలా తెలంగాణ యాసలో ఎన్నో కవితలు రచించి, ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. కాళోజీ సేవలకు కేంద్ర ప్రభుత్వం 1992 లో పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించిందని చెప్పారు. ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కాళోజీ లాంటి గొప్ప వ్యక్తుల జయంతులను ఈ విధంగా అధికారికంగా నిర్వహించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాల వారికి వారి గొప్పతనాన్ని తెలియజెప్పిన వారిమవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ సెప్టెంబర్ 11న జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరవుతున్నారని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రద చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రజలకు కోరారు. ఆనాడు భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించినా కూడా తెలంగాణ ప్రాంతం నైజాం రాజు ఆధీనంలో ఉండి నియంత, నిరంకుశ పాలన వల్ల భూస్వాములు, పటేల్ ,పట్వారి లు గ్రామాలలో తమ ఆగడాలు పెట్రేగి పోతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరి, బానిసత్వంకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మక్దూం మొయినుద్దీన్ పిలుపునిచ్చారని తెలిపారు. ఆ పిలుపునందుకుని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందని, 3000 గ్రామాలను విముక్తి చేసిందని, 4500 మంది కమ్యూనిస్టులు తమ రక్తాన్ని చిందించి ప్రపంచ చరిత్రను సృష్టించారని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో ఏ గ్రామానికి ఏ ప్రాంతానికి పోయినా కూడా నాటి ఆనవాళ్లు ఇంకా కొనసాగుతూ ఉన్నాయని, పాలక ప్రభుత్వాలు ఈ చరిత్రను పాఠ్యాంశాలు చేర్చాలని ఈ చరిత్రను నేటి తరానికి అందించాలని డిమాండ్ చేస్తున్న కూడా పెడచెవిన పెడుతున్నారని అన్నారు. ట్యాంక్ బండ్ పై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుల విగ్రహాలను, సంఘటనలో జరిగిన ప్రాంతాలలో ప్రభుత్వాధికారకంగా టూరిజం పరంగా అభివృద్ధి చేయాలని అన్నారు. సెప్టెంబర్ 11న హనుమకొండ జిల్లా కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యాలయం నుండి ఏకశిల పార్క్ వరకు వందలాది మందితో ర్యాలీ నిర్వహించి టాను నాయక్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిరబోయిన కరుణాకర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకటరాజం, కొట్టే పాక రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణను పకడ్బందీగా పూర్తి చేయాలి

పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలి

మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు తొలగించాలి

క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర సీఈఓ సుదర్శన్‌రెడ్డి



ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 9 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, మృతులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు గుర్తించి తొలగించాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి తాంసీ, భీంపూర్ మండలాల్లో సీఈఓ పర్యటించారు. తాంసీ మండలం ఘోట్కూరి, భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, దరఖాస్తుల పరిశీలన తదితర ప్రక్రియలను తనిఖీ చేశారు. బీఎల్ఓల వద్ద ఉన్న దరఖాస్తులు, ఓటర్ల జాబితాలను పరిశీలించిన సీఈఓ, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబంలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ధ్రువీకరించిన సమాచారం ఆధారంగానే మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో డాక్యుమెంట్లను పరిశీలించి అవసరమైన వివరాలను సేకరిస్తున్నామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో తహశీల్దార్లు సంబంధిత వ్యక్తులకు మార్గదర్శకాలు అందించి, అవసరమైన పత్రాలను సేకరించి పూర్తిస్థాయిలో ధ్రువీకరించాలని సూచించారు. ఈ ప్రక్రియ అనంతరం కలెక్టర్ల స్థాయిలో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత మూడు రోజులుగా క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతోందని, జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సజావుగా సాగుతోందని ఆయన వివరించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బీఎల్ఓలు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఈఓ సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన ప్రతి వివరాన్ని సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనదని, ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, అనర్హుల పేర్లు కొనసాగకుండా నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని డైట్ కళాశాల, సంజయ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సీఈఓ, కలెక్టర్ సందర్శించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, ఎస్. రాజేశ్వర్, ఆదిలాబాదు, తాంసీ, భీంపూర్ తహశీల్దార్లు శ్రీనివాస్, గణేష్, రమేష్, ఎన్నికల నాయబ్ తహశీల్దార్లు సూరజ్, ఇస్తారీ, ఎన్నికల సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం





**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, (లోకల్ గైడ్) సెప్టెంబర్ 9:** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీలో ఉద్యమకారుడిగా ప్రస్థానం ప్రారంభించిన వెడ్మ బొజ్జుపటేల్ పేపర్ బాయ్, రిపోర్టర్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి తన అదృష్టాన్ని చాటుకున్నారని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో ఆయనకు చోటు దక్కే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. నేటి కాలంలో ఎమ్మెల్యేగా గెలవాలంటే కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని, అలాంటి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇంట్లో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న బొజ్జుపటేల్ పట్టుదలతో ఎమ్మెల్యే టికెట్ సాధించారని స్థానికులు చెబుతున్నారు. అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బొజ్జుపటేల్ చేసిన ఉద్యమాలు, ఆయన ప్రజా పోరాటాల గురించి తెలుసుకుని ఖానాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని పేర్కొంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా బొజ్జుపటేల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చురుకుగా పనిచేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొంటున్నారు. ఇటీవల పీఎంఆర్సీలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఎంపీ నగేష్ పాల్గొన్న కార్యక్రమంలో ఎంపీ నగేష్ సరదాగా మాట్లాడుతూ.. మంత్రివర్గంలో బొజ్జుపటేల్‌కు మంత్రి పదవి దక్కుతుందని జోస్యం చెప్పినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎంపీ నోటి నుంచి మంత్రి పదవి ప్రస్తావన రావడంతో అక్కడున్న నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీలో ఉద్యమకారుడిగా ప్రస్థానం ప్రారంభించిన వెడ్మ బొజ్జుపటేల్ పేపర్ బాయ్, రిపోర్టర్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి తన అదృష్టాన్ని చాటుకున్నారని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో ఆయనకు చోటు దక్కే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.నేటి కాలంలో ఎమ్మెల్యేగా గెలవాలంటే కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని, అలాంటి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇంట్లో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న బొజ్జుపటేల్ పట్టుదలతో ఎమ్మెల్యే టికెట్ సాధించారని స్థానికులు చెబుతున్నారు. అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బొజ్జుపటేల్ చేసిన ఉద్యమాలు, ఆయన ప్రజా పోరాటాల గురించి తెలుసుకుని ఖానాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని పేర్కొంటున్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా బొజ్జుపటేల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చురుకుగా పనిచేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొంటున్నారు.ఇటీవల పీఎంఆర్సీలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఎంపీ నగేష్ పాల్గొన్న కార్యక్రమంలో ఎంపీ నగేష్ సరదాగా మాట్లాడుతూ.. మంత్రివర్గంలో బొజ్జుపటేల్‌కు మంత్రి పదవి దక్కుతుందని జోస్యం చెప్పినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎంపీ నోటి నుంచి మంత్రి పదవి ప్రస్తావన రావడంతో అక్కడున్న నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం.నియోజకవర్గంలోని రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో ద్విచక్ర వాహనంపై వెళ్లి ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రజలతో కలిసిమెలిసి వ్యవహరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తీరు కూడా ఆయనకు కలిసి వస్తుందని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నివేదికల్లోనూ బొజ్జుపటేల్ పనితీరుకు ప్రాధాన్యం లభించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని తూర్పు ప్రాంతం నుంచి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, పశ్చిమ ప్రాంతం నుంచి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ మంత్రి పదవి రేసులో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.యువ ఎమ్మెల్యేగా, ఆదివాసీ బిడ్డగా బొజ్జుపటేల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులు ఉన్నాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గంలో ఆయనకు చోటు దక్కే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే బొజ్జుపటేల్‌కు మంచి పదవి దక్కడం ఖాయమనే చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్న సందర్భాల్లో బొజ్జుపటేల్ వారికి దీటుగా స్పందిస్తున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ముఖ్యమంత్రిపై ప్రతిపక్ష నేతలు విమర్శలు చేసిన ప్రతిసారీ వెంటనే స్పందిస్తూ వారికి కౌంటర్ ఇస్తున్నారని పేర్కొంటున్నారు.పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేస్తున్న బొజ్జుపటేల్‌కు ఈసారి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయనకు మంత్రివర్గంలో స్థానం లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కూకట్‌పల్లి, కుషాయిగూడలో ఆర్ఎస్‌బీ ఫ్యాక్టరీ అవుట్‌లెట్ మెగా సేల్స్




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి): :** నిజాంపేట్, అమీర్‌పేట్‌లో నిర్వహించిన ఫ్యాక్టరీ అవుట్‌లెట్ మెగా సేల్స్‌కు విశేష స్పందన లభించిన నేపథ్యంలో ఆర్ఎస్‌బీ సంస్థ కూకట్‌పల్లి, కుషాయిగూడలో డబుల్ ధమాకా మెగా సేల్స్ ఎగ్జిబిషన్లను బుధవారం ప్రారంభించింది. ప్రముఖ టీవీ వ్యాఖ్యాత రష్మి గౌతమ్ ఈ ఎగ్జిబిషన్లను ప్రారంభించారు. రాబోయే పండుగలు, పర్వదినాలను దృష్టిలో ఉంచుకుని అన్ని వయసుల వారి అభిరుచులకు అనుగుణంగా సంప్రదాయ, ఆధునిక శైలుల్లో రూపొందించిన వస్త్రాలు, హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులను ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉంచారు. నాణ్యతతో పాటు పొదుపు ధరలకు ఉత్పత్తులను అందించడమే ఈ మెగా సేల్స్ ప్రత్యేకతగా నిర్వాహకులు తెలిపారు. కూకట్‌పల్లి ఎగ్జిబిషన్‌లో పట్టుచీరలు, ఎత్నిక్ డ్రెస్ మెటీరియల్స్, డైలీవేర్, పార్టీ వేర్‌తో పాటు పురుషుల ఫార్మల్, క్యాజువల్, ట్రెడిషనల్ దుస్తులు అందుబాటులో ఉన్నాయి. చిన్నారుల కోసం వివిధ వయసులకు సరిపోయే రంగురంగుల దుస్తులతో పాటు ప్రీమియం బెడ్‌షీట్లు, కర్టెన్లు, బాత్ టవల్స్ తదితర హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులను కూడా ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి ఎగ్జిబిషన్ సెప్టెంబర్ 9 నుంచి 17వ తేదీ వరకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మండపంలో కొనసాగనుంది. కుషాయిగూడ ఎగ్జిబిషన్ సెప్టెంబర్ 9 నుంచి 16వ తేదీ వరకు ఈసీఐఎల్ 'ఎక్స్' రోడ్స్ సమీపంలోని శ్రీలక్ష్మి కన్వెన్షన్‌లో నిర్వహించనున్నారు. రెండు ప్రాంతాల్లోనూ నేరుగా ఫ్యాక్టరీ నుంచి వచ్చిన ఉత్పత్తులను హోల్‌సేల్ ధరలకు ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని ఆర్ఎస్‌బీ యాజమాన్యం తెలిపింది. కూకట్‌పల్లి, కుషాయిగూడ పరిసర ప్రాంతాల వస్త్ర, షాపింగ్ ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## తరగతి సమయాల్లో ఇతర కార్యక్రమాలు వద్దు : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**టేకులపల్లి, లోకల్ గైడ్ న్యూస్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) :** : ఏకలవ్య పాఠశాలలో తరగతి సమయాన్ని పూర్తిగా విద్యాబోధనకే కేటాయించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. టేకులపల్లి మండలంలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, ప్రయోగశాలలు, భోజనం, పరిశుభ్రత, యూనిఫాంలు, వెల్నెస్ సెంటర్ తదితర అంశాలను పరిశీలించారు. 8, 9, 10వ తరగతుల గదులను పరిశీలించిన కలెక్టర్ కొన్ని తరగతుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంపై ఆరా తీశారు. గ్రామసభ, విద్యార్థి పార్లమెంట్, బ్యాంకు ఖాతాల ప్రారంభం వంటి కార్యక్రమాల కోసం విద్యార్థులు తరగతులకు దూరంగా ఉన్నట్లు అధికారులు వివరించారు. ఇకపై ఇలాంటి కార్యక్రమాలను తరగతుల అనంతరం లేదా శనివారాల్లో నిర్వహించాలని సూచించారు. భౌతిక శాస్త్ర ప్రయోగశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ప్రయోగాలపై అవగాహనను తెలుసుకున్నారు. పాఠ్యాంశాలను పుస్తకాలకే పరిమితం చేయకుండా ప్రయోగాత్మకంగా బోధించాలని, ప్రతి విద్యార్థి ప్రయోగాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులకు యూనిఫాంలు త్వరగా అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భోజనశాల, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రత లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. స్టోర్ రూమ్‌లోని కూరగాయలు, పాలు, పెరుగు నాణ్యతను పరిశీలించి ఆహార నాణ్యత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వెల్నెస్ సెంటర్‌లో మందుల నిల్వ, రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాబోధన, ప్రయోగాత్మక విద్య, ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్యం వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు -- సాహిత్య స్ఫూర్తి సభ




**మధిర, సెప్టెంబర్,9:: లోకల్ గైడ్:** కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధిర ప్రిన్సిపాల్ +.శంకర్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక చైతన్యవాది, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు గారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాము. కాళోజి గారు తన రచనల ద్వారా సామాన్య ప్రజల బాధలను, వారి ఆకాంక్షలను, సమాజంలోని అసమానతలను ప్రపంచానికి తెలియజేశారు. ప్రజల పక్షాన నిలబడి, అన్యాయాన్ని ప్రశ్నించడం ఆయన జీవితంలో ఒక ముఖ్యమైన లక్షణం. అందుకే ఆయనను తెలంగాణ ప్రజలు ప్రేమగా ప్రజాకవి గా గౌరవించారు. కాళోజి గారి రచనల్లో తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల జీవన విధానం స్పష్టంగా కనిపిస్తాయి. ఆయన సాహిత్యం కేవలం చదవడానికి మాత్రమే కాకుండా, సమాజం పట్ల మన బాధ్యతను గుర్తు చేసే ఒక చైతన్య దీపం. విద్యార్థులైన మీరు కాళోజి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నిజాయితీ, ధైర్యం, సామాజిక బాధ్యత, మానవత్వం వంటి విలువలను అలవర్చుకోవాలి. తప్పును చూసి మౌనంగా ఉండకుండా, న్యాయం కోసం ప్రశ్నించే ధైర్యాన్ని పెంపొందించుకోవాలి మన మాతృభాషను, మన తెలంగాణ సంస్కృతిని గౌరవించడం ద్వారా కాళోజి గారికి నిజమైన నివాళి అర్పించగలము. ఈ కార్యక్రమంలో చీఫూ ౹ూ దీ. తౌరియా =లత,ఖ కృష్ణకమల,= జ౦ సాంబయ్య,+ కృష్ణ,ఖ గురవయ్య,దీ ఉపేందర్,+విక్రమ్,౦ దేవదాస్,౦ నాగరాజు,వీ లాలయ్య, ఖ కొండలరావు మరియు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని ఉన్నారు.

## తెలంగాణ భాష, సాహిత్యానికి కాళోజీ విశిష్ట సేవలు

**కాళోజీ ఆశయాలను భావితరాలకు అందించాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ న్యూస్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాళోజీ తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి, సామాజిక చైతన్యానికి విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ఆయన కేవలం కవి మాత్రమే కాకుండా సామాజిక ఉద్యమకారుడిగా, ప్రజా చైతన్యవేత్తగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తెలంగాణ మాండలిక భాషలో సామాజిక సమస్యలు, సామాన్య ప్రజల కష్టాలు, ఆశలు, ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబించినందుకే ప్రజాకవి అనే బిరుదు లభించిందన్నారు. కాళోజీ రచనలు ప్రజల్లో ధైర్యం, సామాజిక అవగాహన, చైతన్యాన్ని పెంపొందించాయని తెలిపారు. అన్యాయాలు, అసమానతలపై తన రచనల ద్వారా గళమెత్తిన కాళోజీ ఆలోచనలు నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్ పురస్కారం లభించడం గర్వకారణమని, కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు. యువత కాళోజీ జీవితం, రచనలు, ప్రజా ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్రను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పద్మావతి, కలెక్టరేట్ ఏఓ అనంత రామకృష్ణ, సీపీఓ సునీత, ఓఎస్డీ వెంకటరమణతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా కవి , పద్మ విభూషణ్ కాలోజి నారాయణరావు సాహిత్యం ఆచరణీయం

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. :** ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు సాహిత్యం ఆచరణీయమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాలోజీ నారాయణరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1914 సెప్టెంబర్ 9న కర్ణాటకలో జన్మించిన కాళోజీ నారాయణరావు వరంగల్ లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారని, చిన్నప్పటినుండి సాహిత్యం పై పట్టు సాధించారని, విభిన్న భాషలలో ప్రావీణ్యులైన కాలోజి నారాయణరావు 1941 లో తన మొదటి కవితను ప్రచురించడం జరిగిందని ,అప్పటినుండి తన తుది శ్వాస విడిచే వరకు సాహిత్యంలో ప్రత్యేకించి తెలంగాణ సాహిత్యంలో వారి ముద్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. సమాజాన్ని ఉద్దేశించి వారు రాసిన కవితలు, తెలంగాణ ఉద్యమంలో వారు ప్రశ్నించిన కవితలు,రాష్ట్రాన్ని సాధించడానికి చాలా దోహదపడ్డాయని , ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం వారిని గౌరవిస్తూ వారి గుర్తుగా హెల్త్ యూనివర్సిటీకి కాళోజి హెల్త్ యూనివర్సిటీగా నామకరణం చేసిందని తెలిపారు. “ మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహా వృక్షమంత అర్థం” కాళోజీ కవితల సొంతమని , అలాంటి సాహిత్యంతో వారి భావజాలం ద్వారా తెలంగాణ సాహిత్యాన్ని తెలంగాణ ప్రజల అందజేశారని అన్నారు .కాళోజి నారాయణరావు సాహిత్యం ఆచరణీయమని వారి ఆశయాలతో అందరూ సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.కాళోజి నారాయణరావు, దాశరథి, సుమతి, వేమన వంటి వారి కవితలు మన జీవన గమనాన్ని శాసిస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కాలోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

## ఎల్‌నినో ప్రభావం కారణంగా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.

నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం-

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపీడీవోలు, ఎంపీఓలతో వివిధ అంశాలపై బుధవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వాటర్ వర్క్స్‌ను నిరంతరం పరిశీలిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై, గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ,కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చేయూత పింఛన్లకు సంబంధించి వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.అర్హులకు పింఛన్లు అందుతున్నాయో లేదో అన్న విషయాన్ని గ్రామాల్లో విచారించి వివరాలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వి.బి.జి. రాంజీ కింద చేపడుతున్న పనుల్లో ప్రతిరోజూ కూలీల సంఖ్యపై నివేదిక సమర్పించాలని ,ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గే అవకాశం ఉన్నందున రైతు కుటుంబాలకు ఉపాధి కల్పించేలా విబిజి రాంజీ పనులను విస్తృతంగా చేపట్టాలని,ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ క్షేత్రస్థాయికి వెళ్లి కూలీలను సమీకరించాలని, కూలీల సంఖ్య తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎంపీడీవోలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.ఎల్ నినో కారణంగా ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, గ్రామాల్లోని బోర్లు, నీటి సరఫరా వ్యవస్థలను గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులు స్వయంగా పరిశీలించాలని, పనిచేయని బోర్లు, నీటి సరఫరాలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల ఫోటో క్యాప్షన్ కానివి వెంటనే ఫోటో క్యాప్షన్ చేయాలని, పెండింగ్లో ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. త్వరలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న మూత్రశాలలు, ఇతర భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డిపిఓ తరుణ్ చక్రవర్తి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు హాజరయ్యారు.

## పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 09 **(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాలలో ఈ నెల 13న జరగనున్న కంబైన్డ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ కేంద్రంను పరిశీలించిన కలెక్టర్ ఈ నెల 13వ తేదీన( ఆదివారం) జరగనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ 2,కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ -2 పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. బుధవారంహనుమకొండ వడ్డేపల్లి లోని పింగిళి ప్రభుత్వ బాలికల డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కళాశాలకు చేరుకున్న కలెక్టర్‌కు కళాశాల సిబ్బంది ఘన స్వాగతం పలకగా,ఎన్‌సీసీ కేడెట్లు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఎంతమంది అభ్యర్థులకు పరీక్షకు కేటాయించారనే వివరాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కోసం కేటాయించిన తరగతి గదులను పరిశీలించారు. కళాశాలలోని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గదిని సందర్శించి పరీక్షకు సంబంధించి వచ్చిన మెటీరియల్ వివరాలను ఎగ్జామినేషన్ ఇన్చార్జి సుహాసిని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ...పరీక్ష నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరీక్షా గదుల నిర్వహణ, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా కలెక్టరేట్ లోని పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును కలెక్టర్ పరిశీలించారు.వాటికి సంబంధించిన వివరాలను జిల్లా ఖజానా అధికారి శ్రీనివాస్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్ కలెక్టర్ కు వివరించారు. హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్డీఏ, నావల్ అకాడమీ పరీక్ష ఈనెల 13న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, అదేవిధంగా వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ బాలికలడిగ్రీ,పీజీ కళాశాలలో సిడిఎస్ పరీక్ష ఉదయం 9 నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12:30 నుండి 2:30 గంటల వరకు, సాయంత్రం 4 నుండి6 గంటల వరకు పరీక్ష జరుగుతుందని అధికారులు తెలిపారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్‌పింగిళి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ కళాశాలలోని తరగతులైన పరిశీలించారు.బీసీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. చదువులు పూర్తయిన వెంటనే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, సాఫ్ట్వేర్ రంగంలోనూ ఉద్యోగాలు సాధించాలని విద్యార్థినులకు సూచించారు.కళాశాలలో విద్యార్థినుల సంఖ్య, బోధన, బోధనేతర సిబ్బంది వివరాలను, మౌలిక వసతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఉత్సవాల ను సమన్వయంతో ప్రశాంతంగానిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ వినీత్.**



**నారాయణపేట సెప్టెంబర్ 9 :** గణేష్ నిమజ్జన ఉత్సవా ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లకు తావులేకుండా శాంతి యుత వాతావరణంలో వేడుకలు నిర్వహించేం దుకు అన్ని శాఖల అధి కారులు, విశ్వహిందూ పరిషత్ ,ముస్లిం మత పెద్దలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన శాంతి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణ పరిష్కా ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమం జరిగే ప్రాంతాలు, రాకపో కల మార్గాల్లో ఉన్న హైటె న్షన్ విద్యుత్ లైన్లు, ఇతర ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రత్యేక సమ న్వయ బృందాల ఏర్పాటు పోలీస్, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్,పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్ తది తర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ బృందా న్ని ఏర్పాటు చేసి, రేపటి నుంచే క్షేత్రస్థాయిలో పర్య టించి అవసరాలను గుర్తిం చాలని కలెక్టర్ ఆదేశించా రు.మున్సిపాలిటీలు, గ్రామాల స్థాయిలో కూడా ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేసి రోడ్లు, డ్రైనేజీలు, చెరువు కట్టలు, విద్యుత్ లైన్లు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల సమ స్యలను గుర్తించి నివేదిక అందించాలని సూచించా రు.క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించిన అవసరాలకు సంబంధించి జిల్లా యం త్రాంగం తరపున ప్రభుత్వా నికి అవసరమైన ప్రతిపా దనలు సమర్పించి, తదు పరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్, నీటివనరులు, మత్స్యశాఖల అప్రమత్తత విద్యుత్ శాఖ అధికారులు నిమజ్జన ప్రాంతాలు, ఊరే గింపు మార్గాల్లో వైరింగ్, విద్యుత్ లైన్లు, హైటెన్షన్ లైన్లు, విద్యుత్ భద్రతా ఏర్పాట్లను పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.మత్స్యశాఖ, ఇరిగేషన్ శాఖలు నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన సిబ్బంది, రక్షణ బృందాల ను అందుబాటులో ఉంచా లని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు పటిష్ట ప్రణాళిక ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబులెన్సుల అందు బాటు, వాటి స్థానాల ఎంపి క, అత్యవసర వైద్య సేవ లు, అవసరమైన సంద ర్భాల్లో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుప త్రులకు రోగులను తరలిం చే విధానంపై ముందుగానే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

తక్కువ వ్యయంతో విస్తృత ప్రచారం కోసం యూట్యూబ్ లైవ్

గణేష్ నిమజ్జన ఉత్సవాల కార్యక్రమాన్ని యూట్యూబ్ లైవ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ప్రత్యేకంగా అధిక వ్యయంతో ప్రసార ఏర్పాట్లు చేపట్టడం కంటే అందుబాటులో ఉన్న ప్రభు త్వ వనరులు, సిబ్బంది, కెమెరా, ల్యాప్‌టాప్ తది తర పరికరాలను సమర్థ వంతంగా వినియోగించి తక్కువ వ్యయంతో ఎక్కువ మంది ప్రజలకు కార్యక్రమాన్ని చేరువ చేయ డం ద్వారా గణనీయమైన బడ్జెట్ ఆదా సాధించ వచ్చని జిల్లా కలెక్టర్ సూచిం చారు.యూట్యూబ్ లైవ్ ప్రసారం ద్వారా ప్రజలకు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించ డంతో పాటు, మీడియా సంస్థలకు కూడా ప్రసారాన్ని సులభంగా అందుబాటు లోకి తీసుకురావచ్చని తెలిపారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని తక్కువ వ్యయంతో ఎక్కువ మంది ప్రజలకు చేరువ చేసేలా యూట్యూబ్ లైవ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లైవ్ ప్రసారానికి అవసర మైన సాంకేతిక ఏర్పాట్లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, కెమెరా, ఆడియో తదితర అంశాలను ముందుగానే పరీక్షించి సిద్ధం చేయాలని, రషీద్ ఆధ్వర్యంలో 2--3 మంది సిబ్బందితో లైవ్ కవరేజ్ నిర్వహించాలని ఆదేశించారు. లైవ్ లింక్‌ను ఐ అండ్ పి ఆర్ రాష్ట్ర, జిల్లా స్థాయి మీడియా గ్రూపుల్లో వెంటనే షేర్ చేసి మీడియా సంస్థలకు అందు బాటులో ఉంచాలని డీ పీ ఆర్ వో రషీద్ కు ఆమె సూచించారు.మతపెద్దల సహకారం అవసరంగణేష్ ఉత్సవాల సందర్భం గా విశ్వహిందూ, ముస్లిం మతపెద్దలు పరస్పర సహ కారం, సోదరభావంతో వ్యవహరించి శాంతిభద్రత ల పరిరక్షణకు పోలీస్, జిల్లా యంత్రాంగానికి సహ కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని, సమావే శంలో గుర్తించిన ప్రతి అంశంపైబాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులనుఆదేశించారు.గణేష్ నిమజ్జన ఉత్సవాల ను శాంతియుతంగా, సురక్షి తంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, మతపెద్దలు, విహెచ్ పీ, గణేష్ మంటప నిర్వాహ కులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికా రులు సమన్వయంతో సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలి

నారాయణపేటలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏ ఒక్క వర్గానికో పరిమితం కాకుండా ప్రజలందరి భాగ స్వామ్యంతో ప్రతి సంవ త్సరం ఘనంగా జరుగుతు న్నాయని, అదే సంప్రదా యాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షి తంగా, విజయవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.గణేష్ ఉత్సవాలు ప్రజలం దరూ ఆనందంగా జరుపు కునే పండుగగా ఉండాలని, ఒకరి ఆనందం మరొకరికి ఇబ్బందిగా మారకుండా నిర్వాహకులు, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఉత్సవాల విజయవంతానికి పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభు త్వ శాఖలు, ఉత్సవ కమిటీ లు, ప్రజల సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.నిర్వాహకుల సహకారం ఎంతో కీలకం అన్నారు.ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహ కుల తరపున ఒక బాధ్యతా యుతమైన వ్యక్తిని ఇన్‌చా ర్జిగా నియమించి పోలీస్ శాఖతో నిరంతరం సమన్వ యం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. మండపాల ఏర్పాటు, విగ్రహాల పరిమా ణం, ఊరేగింపు మార్గం, ప్రత్యేక పూజలు, పెద్ద కార్య క్రమాల వివరాలను ముందుగానే పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు.పెద్ద కార్యక్రమాలు నిర్వహించే తేదీలు, సమ యాలను ముందుగానే తెలియజేస్తే ట్రాఫిక్ నియం త్రణ, బందోబస్తు, శాంతిభ ద్రతలకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఊరేగింపులో భద్రతకు ప్రాధాన్యత

గణేష్ విగ్రహాల ఊరేగింపు లో వాహనాలు నడిపే డ్రైవ ర్లు అత్యంత బాధ్యతాయు తంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనా లు నడపడం, అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయ డం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమ తించబోమని తెలిపారు.ఊరేగింపు వాహనాల డ్రైవర్ల వివరాలను ముందు గానే అందించాలని, వారికి భద్రతా నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఊరేగింపులో చిన్నారులు, మహిళలు, వృద్ధులు పాల్గొంటున్నందున వారి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలుఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా నిర్వాహకులు, ప్రజలు సంయమనం పాటించాలని ఎస్పీ కోరారు. రెండు వర్గాలు, రెండు మండపాల మధ్య చిన్నపాటి వివాదాలు తలెత్తినా వాటిని స్వయం గా పరిష్కరించుకునే ప్రయత్నం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.పోలీస్ శాఖ 24 గంటల పాటు అందు బాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బందోబస్తు, బీట్ వ్యవస్థ, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మద్యం, డీజే విషయంలో నిబంధనలు తప్పనిసరి

ఉత్సవాల సందర్భంగా మద్యం సేవించి ఊరేగిం పుల్లో పాల్గొనడం, వాహ నాలు నడపడం వంటి చర్యలను కఠినంగా నియం త్రిస్తామని ఎస్పీ తెలిపారు. సంబంధిత శాఖలతో సమ న్వయం చేసుకుని ఊరే గింపు మార్గాల్లోని మద్యం దుకాణాలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు.డీజేలు, సౌండ్ సిస్టమ్ వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, సమయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇతర ప్రజ లకు, విద్యార్థులకు, వృద్ధు లకు, అనారోగ్యంతో ఉన్న వారికి ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దం చేయ రాదని స్పష్టం చేశారు.నారాయణపేటలో కొనసా గుతున్న మత సామర స్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్పీ అన్నారు. ఇతర మతాల ప్రార్థనా సమయాలు, విశ్వాసాలను గౌరవిస్తూ పరస్పర సహ కారంతో ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.

గణేష్ ఉత్సవాలు నారాయణపేట ప్రజలందరి పండుగ

ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలి అదే సమ యంలో ఇతరులకు ఇబ్బం ది కలగకుండా బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజల సహకారంతో ఈ ఏడాది కూడా ఉత్సవాలను ప్రశాం తంగా, సురక్షితంగా విజ యవంతం చేద్దాం” అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా రెవె న్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఎస్పీలు నల్లపు లింగ య్య, మహేశ్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, డీ పీ ఆర్ వో రషీద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని అవగాహన కల్పిస్తూ కాలుష్య నియం త్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతుల ను ఆవిష్కరించి, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. చివరగా జిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వినాయక చవితి, నిమజ్జన వేడుకల ఏర్పాట్లు, తీసుకో వాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు.



ఫోటో రైట్ అప్: 8.సమావేశంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# చేనేత కార్మికుల సమస్యలపై జనసెన ధర్నా



నారాయణపేట సెప్టెంబర్ 9: అణగారిన చేనేత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నారాయణపేట జిల్లా జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రం లో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో నారా యణపేట జిల్లా జనసేన పార్టీ ముఖ్య నాయకులు కోస్గి విష్ణు వర్ధన్ రెడ్డి,గుడిసె నరసింహ,డాక్టర్ మణికంఠ గౌడ్ ,జాజాపూర్ కృష్ణ, అరుణ్ కుమార్ గౌడ్ ,డీకే అశోక్ కుమార్ ,ఉమేష్ బాదేపల్లి నరేష్ గౌడ్,ఎల్ భీమేష్ బాలకృష్ణ,కె ప్రవీణ్, భీమేష్ ,తేజ వెంకట్రావ్ వివి ధ పార్టీ ల జిల్లా ఇంచార్జ్ లు చేనేత కార్మికులు తదిత రులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9.ధర్నా లో పాల్గొన్న జనసేన నాయకులు

# ప్రజాకవి కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం

**కలెక్టర్ ప్రియాంక**



నారాయణపేట సెప్టెంబర్ 9:ప్రజాకవి కాళోజీ నారా యణరావు తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, ఆయన జీవితం నేటి తరానికి ఆద ర్శనీయమని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.కాళోజీ నారాయణరావు జయంతి ని పురస్కరించుకుని బుధవారం జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు, సామాజిక అంశాలను తన రచనల ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చి వారిలో చైత న్య స్ఫూర్తిని నింపిన మహనీయుడు కాళోజీ అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్ష ణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొ న్నారు.తెలంగాణ ఉద్య మంలో కాళోజీ సాహిత్యం ప్రజల్లో చైతన్యం నింపిం దని, ఆయన రచనలు, ఆలోచనా విధానాన్ని యువత స్ఫూర్తిగా తీసు కోవాలని కలెక్టర్ సూచిం చారు. కాళోజీ ఆశయా లను కొనసాగిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, బీసీ సంక్షే మ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, కలెక్టరేట్ ఏ వో అనిల్ కుమార్, డీ పీ ఆర్ వో రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:7.నివాళి అర్పించిన కలెక్టర్

# క్షేత్ర స్థాయిలో పశువైద్యులు పరిజ్ఞానంతో పాటు శస్త్రచికిత్సలో నైపుణ్యాలు సాధించాలి -

**వెటర్నరీ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్.**



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): క్షేత్రస్థాయిలో పశు వైద్యులు పరిజ్ఞానంతో పాటు శస్త్రచికిత్సలో నైపుణ్యాలు సాధించడం ఎంతో అవసరం అని వెటర్నరీ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ లోని పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల, పశువైద్య శస్త్రచికిత్స, రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్ (ఐసీఏఆర్-ఎస్సీ ఎస్పీ) ఆర్థిక సహకారంతో “చివరి సంవత్సరం బి.వి.ఎస్సీ ఏ. హెచ్, షెడ్యూల్డ్ కాస్ట్ విద్యార్థులకు క్షేత్ర స్థాయి పశువైద్యులకు కంపానియన్ జంతువుల ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలో జ్ఞాన, నైపుణ్యాభివృద్ధి ద్వారా జీవనో పాధి, ఔత్సాహికతాభివృద్ధి’అనే అంశంపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను ప్రొ. ఉదయ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేటి పోటీ ప్రపంచంలో క్షేత్ర పశువైద్యులు పాఠ్యాంశ పరిజ్ఞానంతో పాటు శస్త్రచికిత్సలో ప్రయోగించిన నైపుణ్యాలను కూడా తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. కంపానియన్ జంతువుల వైద్యంలో పెరుగుతున్న అవకాశాల ను సద్వినియోగం చేసుకుని, ఇటువంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు భవిష్యత్తులో ఉత్తమ పశువైద్య నిపుణులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ ప్రొ. మాధురి మాట్లాడుతూ విద్యార్థులు కు నాణ్యమైన విద్యతో పాటు ప్రాయోగిక శిక్షణ అందించడం విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిక్షణ కార్యక్రమం ప్రధాన పరిశోధకులు, సమన్వయకర్త ప్రొ. జె. రాధాకృష్ణారావు స్వాగతోపన్యాసం చేస్తూ కంపానియన్ జంతువులలో ఆర్థోపెడిక్ సమస్యలు గుర్తించడం, ఆధునిక శస్త్రచికిత్స పద్ధతులపై విద్యార్థులకు ప్రయోగాత్మక శిక్షణ అందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణలో ఆధునిక శస్త్రచికిత్స విధానాలు, క్లినికల్ నైపుణ్యాలు, ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. చివరగా ప్రొ. రాధాకృష్ణారావు కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్య అతిథి ప్రొ. ఉదయ కుమార్ ఓ డా. మధుసూదన్ గౌడ్, కార్యక్రమ అధ్యక్షులు ప్రొ. డి. మాధురి, శిక్షణ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన, డా. పద్మశ్రీ, డా. ప్రవళిక, , డా. దినేష్, డా. ప్రీతి, డా. అరవింద్లకి ధన్యవాదాలు తెలిపారు

## గోదావరి పుష్కరాల నాటికి ఘాట్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ (భద్రాద్రి జిల్లా బ్యూరో)** : శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది శ్రీరామనవమి నాటికి మిగిలిన దేవస్థానం అభివృద్ధి పనులన్నీ పూర్తిచేయాలని సూచించారు. బుధవారం ఆయన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, మాడవీధులు, రామాలయం పరిసరాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రి సూచనలు, దేవస్థానం ఆగమ శాస్త్ర పండితుల సూచనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని రాహుల్ అన్నారు. ఒప్పందంలో పేర్కొన్న గడువు కంటే ముందుగానే పనులు పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, వాస్తుశిల్పులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 2027 జూన్--జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాల ప్రారంభానికి ముందే గోదావరి ఘాట్ల నిర్మాణ, అభివృద్ధి పనులు పూర్తిచేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఐటీడీఏ ఈఈ మధుకర్, దేవస్థానం డీఈ రవీందర్ రావు, వాస్తుశిల్పుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవపల్లి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): మైలార్దేవపల్లి లోని దుర్గా కన్వెన్షన్ హాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు బుధవారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆదర్శ ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు, అవార్డులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే వారిని తీర్చిదిద్దడంలో గురువులు పోషిస్తున్న కీలక పాత్రను వారి నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కొనియాడారు. ఈ వేడుకల్లో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, యూ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, జీ హెచ్ ఎం చంద్రశేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ మండలం పరిధిలోని పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**రౌడీ షీటర్లకు నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి హెచ్చరిక..**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్గొండ పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపారు.రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నల్గొండ సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లకు బుధవారం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ టౌన్ పరిధిలోని 75 మంది రౌడీ షీటర్లతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 150 మంది రౌడీ షీటర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, గతంలో నేరాలకు పాల్పడిన వారు తమ నేర ప్రవృత్తిని పూర్తిగా విడిచిపెట్టి, ఇకపై ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా సాధారణ పౌరులుగా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. వినాయక ఉత్సవాల సమయంలో ఎలాంటి గొడవలు, అల్లర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, గొడవల్లో జోక్యం చేసుకున్నా లేదా నేరాలకు పాల్పడినా పీడీ యాక్ట్ తో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని తెలిపారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడుచుకుని కుటుంబంతో కలిసి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా పోలీసులు సహించబోరని డీఎస్పీ కె. శివరాం రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి, ఎస్ఐలు సైదాబాబు, శివప్రసాద్, ముత్తయ్య, పోలీస్ సిబ్బంది షకీల్, శంకర్, అంజయ్య, బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ దుర్మార్గం.

**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం .**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా 17 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల మొత్తం సెషన్ కాలానికి సస్పెండ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై సభలో గళం విప్పకుండా, ప్రతిపక్షాల నోరు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధమైన అప్రజాస్వామిక నిర్ణయానికి ఒడిగట్టిందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి దేవాలయాల వంటి శాసనసభల్లో ప్రజాప్రతినిధులకు మాట్లాడే హక్కును కాలరాయడం దారుణమన్నారు.కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి సీనియర్ నేతలను సభ నుంచి బహిష్కరించడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపబోదని, ప్రజల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు.సస్పెన్షన్ వేటు పడిన బీఆర్ఎస్ శాసనసభ్యులకు నల్గొండ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణుల తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# లంచం తీసుకుంటూ ఆర్ఐఓ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్!

**రూ.20 వేల లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్న అధికారులు.. పాజిటివ్ రిపోర్టు కోసం రూ.50 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు**



**లోకల్ గైడ్ /సంగారెడ్డి:** సంగారెడ్డి ఇంటర్మీడియట్ విద్యాశాఖ ప్రాంతీయ తనిఖీ అధికారి (ఆర్ఐఓ) ఆర్. గోవిందరామ్ లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బుధవారం సంగారెడ్డిలోని తన కార్యాలయంలో ఓ జూనియర్ కళాశాల యాజమాన్యం నుంచి రూ.20 వేల లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. కళాశాలను తనిఖీ చేసిన అనంతరం అనుకూలమైన తనిఖీ నివేదిక ఇచ్చేందుకు ఆర్ఐఓ రూ.50 వేలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.30 వేలు చెల్లించగా, మిగిలిన రూ.20 వేల కోసం అధికారి ఒత్తిడి చేసినట్లు సమాచారం. దీంతో కళాశాల యాజమాన్యం ఏసీబీని ఆశ్రయించింది. ఫిర్యాదు ఆధారంగా మెదక్ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో ఏసీబీ అధికారులు వల పన్ని రూ.20 వేలు స్వీకరిస్తున్న సమయంలో ఆర్ఐఓను పట్టుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ కావ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ న్యూస్) :** చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆలయంలోని శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఎంపీకి వేద ఆశీర్వచనం అందించారు. ఆధ్యాత్మిక, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన వేయిస్తంభాల ఆలయంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షుడిగా పిప్పళ్ళ శివశంకర్

**నిరుద్యోగ యువత సమస్యలపై నిరంతర పోరాటాలకు మహాసభ తీర్మానం**




**లోకల్ గైడ్ ఆమనగల్లు సెప్టెంబర్ 9:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ) రంగారెడ్డి జిల్లా 18వ మహాసభలు యాచారం మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ఉపాధి అవకాశాల కొరత తదితర సమస్యలపై మహాసభలో విస్తృతంగా చర్చించారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును ప్రభావితం చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ రాబోయే రెండేళ్ల కాలంలో నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానించారు. యువతకు మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో రంగారెడ్డి ఆమనగల్లు ప్రాంతానికి చెందిన పిప్పళ్ళ శివశంకర్‌ను రంగారెడ్డి జిల్లా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆమనగల్లు ప్రాంతానికి మరోసారి ఉద్యమ రంగంలో గౌరవప్రదమైన స్థానం దక్కిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. పిప్పళ్ళ శివశంకర్ విద్యార్థి దశ నుంచే విద్యార్థి సంఘం ద్వారా విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. అనంతరం కార్మిక వర్గ ఐక్యత కోసం కృషి చేస్తూ, వివిధ ప్రజా సమస్యలపై జరిగిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆయన అనుభవం, ఉద్యమ స్ఫూర్తిని గుర్తించిన జిల్లా మహాసభ ప్రతినిధులు జిల్లా అధ్యక్ష బాధ్యతలను ఏకగ్రీవంగా అప్పగించారు. శివశంకర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల స్థానిక యువజన సమాఖ్య నాయకులు పవన్, ప్రవీణ్, రాజు, మల్లేష్, వినోద్, ప్రజాసంఘాల నాయకులు కానుగుల వెంకటయ్య, కురుమయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువత సమస్యల పరిష్కారానికి మరిన్ని ఉద్యమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా కాలోజి నారాయణరావు జయంతి వేడుకలు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు కాళోజీ నారాయణరావు జయంతినీ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడిన గొప్ప మానవతా వాది అని చెప్పారు. నా గొడవ అనే పుస్తకం రాసి ప్రశ్నించడం ముఖ్యం అంటూ చాటి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాళోజి రచనలు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు

# “ఆపదలో అండగా.. మృతుల కుటుంబాలకు చేయూత!”

**మృతుల కుటుంబాలకు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చేయూత**

**మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన గంప వెంకటేష్ గుప్తా**





**లోకల్ గైడ్ కడ్తాల్, సెప్టెంబర్ 9:** అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గంప వెంకటేష్ గుప్తా మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మాదారం నాగమణి, కళ్యాణ్కర్ లక్ష్మీబాయి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గంప వెంకటేష్ గుప్తా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు గంప వెంకటేష్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారం రమేష్ గౌడ్, మాదారం మల్లేష్ గౌడ్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు అమృతం పాండు, మహేష్ గౌడ్, నార్లకంటి యాదయ్య గౌడ్, కందికంటి యాదయ్య గౌడ్, అనగోని అంజయ్య, శేఖర్, భాను, శివ, శ్రీనివాస్, మహేందర్, నాగులు, జగదీష్, మల్లేష్ గౌడ్, హరీష్ గౌడ్, కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీడీకే ఆర్అండ్‌బీ కార్యాలయంలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**ఫైలేరియా కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**



**సిద్దిపేట, సెప్టెంబర్ 9( లోకల్ గైడ్):** సిద్దిపేటలోని బీడీకే ఆర్అండ్‌బీ కార్యాలయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.రక్త నమూనాలను ఎప్పటికప్పుడు సేకరించి, సకాలంలో నిర్ధారణ జరిగేలా టి-హబ్‌కు వీలైనంత త్వరగా తరలించాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరచడంతో పాటు ఓపీ సంఖ్యను పెంచాలని, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలనిసూచించారు.అనంతరం ఎన్ఎఫ్‌సీపీ ఫైలేరియా యూనిట్‌ను సందర్శించిన డీఎంహెచ్ఓ రికార్డులను పరిశీలించారు. అనుమానిత కేసులను సమర్థవంతంగా స్క్రీనింగ్ చేసి, వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చికిత్స అందించాలని సూచించారు. గుర్తించిన కేసులపై క్రమం తప్పకుండా ఫాలోఅప్ నిర్వహించాలని ఆదేశించారు. సకాలంలో వైద్య సేవలు అందించడం, కేసులను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్, వైద్యాధికారి డాక్టర్ ఆడిబ ఫర్హాత్, చక్రధర్ హెచ్ఈఓ, వైద్య సిబ్బంది, ఫైలేరియా సిబ్బంది ప్రసాద్ హెచ్ఎస్, హెచ్‌పి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణ వేగవంతం చేయాలి

**నేషనల్ హైవే అధికారులకు భూమిని త్వరితగతిన అప్పగించాలి**

**ఆర్అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శి కె.గంగాధర్**



**సిద్దిపేట, సెప్టెంబర్ 9(లోకల్ గైడ్):** రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, భూమిని నేషనల్ హైవే అధికారులకు త్వరితగతిన అప్పగించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.గంగాధర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతితో కలిసి నేషనల్ హైవే, రెవెన్యూ శాఖ అధికారులతో ఆర్ఆర్ఆర్ భూసేకరణపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రీజనల్ రింగ్ రోడ్డును ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా చేపట్టాయని తెలిపారు. జిల్లాలోని రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాల మీదుగా ఆర్ఆర్ఆర్ నిర్మాణం జరగనున్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఆర్బిట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ద్వారా ఆయా ప్రాంతాల్లో కలిగే అభివృద్ధి, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు, ఇతర సిబ్బంది సమన్వయంతో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో డ్రోన్ సర్వే నిర్వహించి, రైతులు కొత్తగా పంటలు సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని నిబంధనల ప్రకారం నేషనల్ హైవే అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ కోసం అప్పగించిన భూమి బాధ్యత పూర్తిగా నేషనల్ హైవే అథారిటీదేనని, భూముల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భూసేకరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని గంగాధర్ ఆదేశించారు.సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ, నేషనల్ హైవే అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి హాజరై కాళోజీ నారాయణ రావు లు కాళోజి చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, ఆకాంక్షలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన గొప్ప ప్రజాకవి అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని, కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. తెలంగాణ మాండలిక భాషకు, ప్రజల యాసకు కాళోజీ విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. సమాజంలోని అసమానతలు, అన్యాయాలపై తన రచనల ద్వారా ప్రశ్నించిన కాళోజీ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాషను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అధికారి కేషు రామ్, కలెక్టరేట్ ఏ.ఓ సునిల్, సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# జిల్లా క్షయ వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమ

జిల్లా అధికారి డాక్టర్ అరుణ కుమారి సూచనలు





**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** సంగారెడ్డి క్షయ వ్యాధి నివారణలో విద్యార్థు లు భాగస్వాములు కావాలని జిల్లా సమన్వయకర్త డాక్టర్ అరుణ మంగళవారం సంగారెడ్డి లో తారా ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల , క్షయవ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు.. ఎన్ సి సి ,విద్యార్థులు సమాజ సేవలో ముందుంటారని క్షయ నివారణ లో విద్యార్థులను వాలంటీర్లుగా నమోదు చేసి ఇతరులకు అవగాహన కల్పించేలా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.. విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఓ విజయ మేడమ్ మరియు ఎన్‌సిసి అధికారి తదితరులు ఉన్నారు.

## భద్రాచలంలో 18, 19 తేదీల్లో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 70వ మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 18, 19 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. 18వ తేదీన బాలికలకు, 19వ తేదీన బాలురకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల వనరుల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శారీరక విద్య ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లతో ఎంఈఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్రీడా పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడా పోటీల నిర్వహణకు ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావు కన్వీనర్‌గా, పీవీ రమణ, ఎస్ఎన్ఎం, జెడ్పీహెచ్ఎస్ భద్రాచలం పీడీగా, ఎం. రమేష్, పి. సుజాత కో-కన్వీనర్లుగా, రాజా శ్రీనివాస్ కమిటీల సమన్వయకర్తగా వ్యవహరించనున్నారు. మండలంలోని పాఠశాలల శారీరక విద్య ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు, సీఆర్‌పీలు, సీసీహెచ్‌ఓలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 3వ జాతీయ లోక్‌అదాలత్ నిర్వహణ



**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్‌అదాలత్‌ను 12-09-2026న సంగారెడ్డి జిల్లా కోర్టుతో పాటు జహీరాబాద్, జోగిపేట, నారాయణఖేడ్ మరియు జిన్నారం కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్స్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి జి. భవానీ చంద్ర తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్ ద్వారా వివిధ రకాల సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్ మరియు ఇతర రాజీ పడదగిన కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. 12 సెప్టెంబర్ 2026న నిర్వహించనున్న 3వ జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధిక సంఖ్యలో కేసులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులను కోరారు. పెండింగ్ కేసులతో పాటు ప్రీ-లిటిగేషన్ దశలో ఉన్న వివాదాలను కూడా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ కేసుల పరిష్కారం కోసం సంబంధిత కోర్టు జిల్లా ు న్యాయ సేవాధికార సంస్థ/తాలూకా న్యాయ సేవా కమిటీను సంప్రదించి లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని జి. భవానీ చంద్ర పిలుపునిచ్చారు.రాజీ మార్గమే ఉత్తమ మార్గం లోక్‌అదాలత్ ద్వారా త్వరితగతిన న్యాయం అనే లక్ష్యంతో 3వ జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడానికి అన్ని వర్గాలు సహకరించాలని ఆమె కోరారు.

## ప్రజా కవి కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం

సామాజిక, రాజకీయ చైతన్యానికి కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**లోకల్ గైడ్ /సంగారెడ్డి: :** ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవితం, ఆయన సాహిత్య స్ఫూర్తి, ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా ప్రజల సమస్యలు, ఇబ్బందులను ఎప్పటికప్పుడు సమాజం ముందుకు తీసుకువచ్చి ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని నింపారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, సామాన్యుల గొంతుకగా తన సాహిత్యాన్ని మలిచిన కాళోజీ ప్రజా కవిగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.సమాజంలోని అసమానతలు, ప్రజల సమస్యలు, సామాజిక పరిస్థితులపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. కాళోజీ ఆలోచనా విధానం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. యువత కాళోజీ జీవితం, సాహిత్యం, ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు కేవలం కవిగా మాత్రమే కాకుండా సామాజిక చైతన్యవేత్తగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని అన్నారు. ఆయన సాహిత్యం నేటికీ ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తోందని, కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీపీఆర్వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్--ఎంఎస్‌పీ జాతీయ సదస్సుకు హాజరైన బెజ్జంకి నాయకులు

సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి: మందకృష్ణ మాదిగ




**బెజ్జంకి సెప్టెంబర్ 09(లోకల్ గైడ్):** ఉమ్మడి వరంగల్ జిల్లా మడికొండలోని సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎంఆర్‌పీఎస్--ఎంఎస్‌పీ జాతీయ సదస్సుకు సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం నుంచి ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకత్వం తరలివెళ్లింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సదస్సును విజయవంతం చేయడానికి మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సదస్సులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కుల, వర్గ, లింగ, మత వివక్షత లేని సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ కోసం, మహనీయులు కలలు కన్న నూతన సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో పనిచేయాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం సాధించే దిశగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల ఇన్‌చార్జి చింతకింది పర్శరాములు మాదిగ, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు మాదిగ, జేరుపోతుల మధు మాదిగ, సీనియర్ నాయకులు మంకాల బాలయ్య మాదిగ, మండల నాయకులు మంకాల నాగేష్ మాదిగ, బాబు మాదిగ, ప్రవీణ్ మాదిగ, భూపేందర్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఈ నెల 10న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు
ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమం
కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ
ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం




**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 9:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన గురువందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు విద్యా కమిటీ చైర్మన్ లయన్ ఎన్. సుధీర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించనున్నట్లు వెల్లడించారు. కడ్తాల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి, కల్వకుర్తి మండలాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి అవార్డులతో పాటు ఘనంగా సత్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ బహుళ మండలి మండలి అధ్యక్షుడు లయన్ ఎస్. నరేందర్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేయనున్నట్లు కార్యక్రమ చైర్మన్ లయన్ జంగయ్య, సహ చైర్మన్ లయన్ కె. గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ వివిధ మండలాల్లో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను పరిశీలించి ఎంపిక చేసినట్లు లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చైర్మన్ లయన్ బండెల రామచంద్ర రెడ్డి, ప్రజా సంబంధాల అధికారి లయన్ పాషా తెలిపారు.

అవార్డులకు ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు

ఆమనగల్లు మండలం: బి. యాదయ్య -- రిషి హైస్కూల్ ఏ. శ్రీరాములు -- సెయింట్ జాన్స్ స్కూల్ ఏ. ఆరోగ్యమేరీ -- మండల పరిషత్ పాఠశాల, ఆకుతోట పల్లి ఏ. ఉమామహేశ్వరి -- మండల పరిషత్ పాఠశాల, ఆమనగల్ షహవార్ -- ప్రాథమికోన్నత పాఠశాల,విటాయిపల్లి కడ్తాల్ మండలం:రమావత్ రవి -- ప్రాథమికోన్నత పాఠశాల, సాలార్పూర్ మేకల గోవర్ధన్ -- ప్రాథమికోన్నత పాఠశాల, వా సుదేవపూర్ కందికొండ లక్ష్మణ స్వామి -- విద్యాభారతి పాఠశాల, ముద్విన్ డి. హైమావతి -- ప్రగతి హైస్కూల్, కడ్తాల్ మాడ్గుల మండలం: ఉడుతల సత్యనారాయణ -- నవోదయ విద్యాలయం నిట్ట రాకేష్ -- సెయింట్ మేరీస్, మాడ్గుల చంద్రకళ -- మండల పరిషత్ పాఠశాల, కొలుకులపల్లి శ్రీధర్ -- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవురుపల్లి తలకొండపల్లి మండలం: కె. రాధిక -- అక్షర హైస్కూల్ రమాదేవి -- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంద్రధన్ కె. పాండు -- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తలకొండపల్లి కల్వకుర్తి మండలం: ఉమాదేవి -- శ్రీ సరస్వతి శిశుమందిర్, కల్వకుర్తి స్వప్న -- మండల పరిషత్ పాఠశాల, కల్వకుర్తి రజిత -- మండల పరిషత్ పాఠశాల, కల్వకుర్తి గురువుల సేవలకు గుర్తింపు విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా విద్యారంగానికి, సమాజ అభివృద్ధికి వారు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి, మరింత ఉత్సాహంగా పనిచేసేలా ప్రోత్సహించడమే 'గురువందన' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.విద్యార్థులకు కేవలం పాఠ్య బోధన అందించడమే కాకుండా వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తున్న ఉపాధ్యాయుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యాభిమానులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# "లక్ష పుష్పాలతో.. లలితమ్మకు మహా పూజ!"

కడ్తాల్ సాయిబాబా ఆలయంలో

శ్రీ లలితా పరాశక్తి మాత రెండో వార్షికోత్సవ వేడుకలు

భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు --

భక్తులకు అన్నప్రసాద వితరణ



**కడ్తాల్, సెప్టెంబర్ 9:** ఒక్క పువ్వుతో పూజించినా పరమాత్ముడు పరవశిస్తాడని భక్తుల విశ్వాసం. అలాంటిది లక్ష పుష్పాలతో అమ్మవారిని అర్చిస్తే ఆ దివ్యానుభూతి వర్ణనాతీతం. భక్తి, ఆధ్యాత్మికత, పుష్ప సౌరభాలతో కడ్తాల్ పట్టణంలోని సాయిబాబా ఆలయం పులకించింది. శ్రీ లలితా పరాశక్తి మాత రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శక్తి సమూహం జ్ఞాన ప్రసన్న అమ్మవారి అధ్యక్షతన లక్ష పుష్పార్చన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి బంతి, మల్లె, గులాబీ, కనకాంబర తదితర పుష్పాలతో లక్ష పుష్పాలను అమ్మవారి పాదాల చెంత సమర్పించారు. లక్ష పుష్పార్చన సందర్భంగా ఆలయం మొత్తం పూల పరిమళంతో, భక్తుల ఆధ్యాత్మిక పారవశ్యంతో నిండిపోయింది. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, గ్రీన్ రెవల్యూషన్ మండలి అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి పుష్పార్చనలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పురాణాల ప్రకారం పుష్పం భక్తికి ప్రతీక అని తెలిపారు. 'పుష్పం సమర్పయామి' అంటే మన మనస్సును, భక్తిని దైవానికి సమర్పించడమేనని పేర్కొన్నారు. లక్ష పుష్పార్చనలో ప్రతి పుష్పానికి ఒక నామం, ఒక మంత్రం ఉంటుందని తెలిపారు. లక్ష పుష్పాలతో లక్ష్మీదేవిని ఆరాధించడం వల్ల ధనధాన్య సమృద్ధి కలుగుతుందని భక్తుల విశ్వాసమన్నారు. గ్రహ దోషాలు, శని దోషాలు తొలగిపోతాయని మహిళలు, భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారని పేర్కొన్నారు.

భక్తులకు అన్నప్రసాదం

లక్ష పుష్పార్చనకు హాజరైన భక్తుల కోసం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని గంప వెంకటేష్ గుప్తా ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి లలిత ఆధ్యాత్మిక బృందం నిర్వాహకురాలు జ్ఞాన ప్రసూన శర్మ, సభ్యులు పరమేశ్వరి, విజయ, శ్రీదేవి, చాట్ల విజయమ్మ, బాచిరెడ్డి విజయమ్మ, భారతి, గంప అండాలు, వరలక్ష్మి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు అమృతం పాండు, నార్లకంటి మహేష్, ఆదివాసీ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం ఆదివాసీతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణ, వేద మంత్రోచ్ఛారణలు, పుష్పాల సౌరభంతో సాగిన లక్ష పుష్పార్చన మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది.

# క్లిష్ట గుండె సమస్యతో బాధపడుతున్న వృద్ధుడికి టావీ ద్వారా చికిత్స

వాల్వ్ ఇంప్లాంటేషన్ ద్వారా చికిత్స మెడికవర్ వైద్యులు....వెల్లడి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ న్యూస్)** : హనుమకొండ, బైకస్పిడ్ అయోర్టిక్ వాల్వ్‌తో పాటు తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్, గణనీయమైన అసెండింగ్ అయోర్టిక్ డైలటేషన్‌తో బాధపడుతున్న 78 ఏళ్ల పురుష రోగికి ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ద్వారా విజయవంతంగా చికిత్స అందించినట్లు వైద్యులు తెలిపారు. బైకస్పిడ్ అయోర్టిక్ వాల్వ్ అనేది పుట్టుకతో వచ్చే గుండె సంబంధిత లోపం. సాధారణంగా అయోర్టిక్ వాల్వ్‌లో మూడు లీఫ్లెట్లు (కవాటాలు) ఉండగా, ఈ పరిస్థితిలో రెండు మాత్రమే ఉంటాయి. కాలక్రమేణా ఈ అసాధారణ నిర్మాణం కారణంగా వాల్వ్ క్రమంగా ఇరుకుగా మారి తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్‌కు దారితీస్తుంది. దీంతో గుండెపై అదనపు ఒత్తిడి పడుతుంది. ఈ రోగిలో బైకస్పిడ్ అయోర్టిక్ వాల్వ్‌తో పాటు అసెండింగ్ అయోర్టా గణనీయంగా విస్తరించి ఉండటం, అలాగే అయోర్టా అడ్డంగా (హోరిజాంటల్‌గా) ఉండటం వల్ల కేసు మరింత క్లిష్టంగా మారింది. ఈ సంక్లిష్ట శరీర నిర్మాణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని హార్ట్ టీమ్ సమగ్ర పరిశీలన, అధునాతన ఇమేజింగ్ పరీక్షలు, అత్యంత జాగ్రత్తతో కూడిన ప్రణాళికను రూపొందించింది.రోగి వయస్సు, ఆరోగ్య పరిస్థితి, క్లిష్టమైన శరీర నిర్మాణ లక్షణాలను పరిగణనలోకి తీసుకుని హార్ట్ టీమ్ టావీ విధానాన్ని ఎంచుకుంది. ఈ అత్యాధునిక, మినిమల్లీ ఇన్వేసివ్ విధానంలో తొడ భాగంలోని రక్తనాళం (ఫెమోరల్ ఆర్టరీ) ద్వారా కొత్త కృత్రిమ వాల్వ్‌ను గుండెకు చేరవేసి, దెబ్బతిన్న అయోర్టిక్ వాల్వ్ స్థానంలో అమర్చారు.ఈ క్లిష్టమైన టావీ ప్రక్రియను సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని విజయవంతంగా నిర్వహించారు. ఆయనకు బహుళ విభాగాల కార్డియాక్ బృందానికి చెందిన డాక్టర్ శ్రవణ్ కుమార్ రాంపల్లి, డాక్టర్ షఫీ, డాక్టర్ వాసు సహకారం అందించారు.ఓపెన్-హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. కొత్తగా అమర్చిన వాల్వ్ సమర్థవంతంగా పనిచేస్తుండగా, అయోర్టిక్ వాల్వ్ ద్వారా రక్తప్రసరణ గణనీయంగా మెరుగుపడింది.చికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకుని ప్రస్తుతం ఆరోగ్యంగా, స్థిరమైన పరిస్థితిలో ఉన్నారు. ఈ క్లిష్టమైన కేసు ద్వారా అధునాతన స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్లు, ఖచ్చితమైన శరీర నిర్మాణ అంచనా, బహుళ విభాగాల హార్ట్ టీమ్ సమన్వయంతో కూడిన వైద్య విధానం ద్వారా సంక్లిష్ట గుండె సమస్యలతో బాధపడుతున్న వృద్ధ రోగులకు సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని మరోసారి రుజువైంది.ముఖ్యంగా వృద్ధుల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శారీరక శ్రమను తట్టుకోలేకపోవడం, ఛాతీ నొప్పి, తల తిరగడం లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్‌ను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు.ఈ విజయవంతమైన ఫలితం సరైన రోగి ఎంపిక, అధునాతన ఇమేజింగ్ సాంకేతికత, ఖచ్చితమైన ప్రణాళిక, అంకితభావంతో పనిచేసిన బహుళ విభాగాల కార్డియాక్ బృందం సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది.

# శాసనసభ గౌరవాన్ని కాపాడాలి

స్పీకర్‌కు సంఘీభావం తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సభా మర్యాదలకు విఘాతం కలిగించే ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 9:** శాసనసభ గౌరవం, ప్రతిష్ఠను కాపాడటంతో పాటు సభా మర్యాదలు, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఇటీవల శాసనమండలి సభ్యుడు తాతా మధు





చేసిన అనుచిత వ్యాఖ్యలు, ప్రవర్తనపై ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి తో కలిసి రాష్ట్ర శాసనసభ వ్యవహారాల ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా స్పీకర్‌కు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీ మల్లు రవసంఘీభావం తెలిపారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం, సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం శాసనసభ వ్యవహారాల ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన విధంగా కఠిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీకగా నిలిచే శాసనసభ గౌరవం, ప్రతిష్ఠను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

సభా సంప్రదాయాలను గౌరవించాలి

శాసనసభ ప్రజల సమస్యలను చర్చించే అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అని కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ సభా నియమాలు, సంప్రదాయాలు, పరస్పర గౌరవాన్ని ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. స్పీకర్ పదవి పట్ల గౌరవాన్ని కాపాడటమే కాకుండా శాసనసభ ప్రతిష్ఠకు భంగం కలిగించే ఎలాంటి చర్యలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేసిన విజ్ఞప్తిపై సంబంధిత మంత్రి, స్పీకర్‌తో చర్చించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: అలకమర్రి రంగారెడ్డి



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం



**భద్రాచలం, భద్రాద్రి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్) :** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో తెలుగు, సాహితీ విభాగాల ఆధ్వర్యంలో ప్రజాకవి ఆచార్య కాళోజి నారాయణరావు 113వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ సాహిత్యం మనిషిలో సామాజిక స్పృహతో పాటు మానసిక ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పలువురు కవులు రచనలు చేశారని, వారిలో కాళోజి ప్రముఖులని తెలిపారు. కాళోజి ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి హవేల, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కపిలభారతి, తెలుగు విభాగాధిపతి నందూరి రాంబాబు, సుబ్బరాజు, శ్రీను, కన్వీనర్లు డాక్టర్ సుధాకర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ నాగ సమీరా, గణిత విభాగాధిపతి శ్రీమతి శ్రీలతతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 09 **(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ,రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వరంగల్,హనుమకొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్లు కలెక్టర్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మిల్లింగ్ ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. మిల్లింగ్ సమయంలో డ్యామేజ్, నూకలు తదితర కారణాలతో ఏర్పడే షార్ట్‌ఫాల్‌పై మిల్లర్లపై చర్యలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన బాయిల్డ్ రైస్, రా రైస్ డెలివరీ సమస్యలను పరిష్కరించాలని, ఓటిఆర్, టెస్ట్ మిల్లింగ్‌కు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. గత సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్, డ్రైయిజ్, కస్టోడియన్, రవాణా చార్జీలను కూడా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ ఆందోళనలు కొనసాగిస్తున్న నేపథ్యంలో హనుమకొండలో జాయింట్ కలెక్టర్‌కు సమర్పించిన ఈ వినతిపత్రం ప్రాధాన్యత సంతరించుకుంది అన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి.

**- పెద్దేముల్ మండల ఎస్సై ప్రశాంత్ వర్ధన్**

**- గణేష్ మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం**



**లోకల్ గైడ్/తాండూర్:** రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాం తమైన వాతా వర ణంలో నిర్వహించుకోవాలని పెద్దేముల్ మండల ఎస్సై ప్రశాంత్ వర్ధన్ సూచించారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో బుధవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ వర్ధన్ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు, ప్రజాశాంతికి విఘాతం కలగకుండా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ డీవై నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. పరిధికి మించి ఎత్తు ఉన్న వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. నిమజ్జనం రోజున మద్యం సేవించకుండా భక్తిశ్రద్ధలతో భజనలు, కీర్తనలతో శోభాయాత్ర నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నసీర్, రాము నాయక్ , ఆయా శాఖల అధికారులు,ఆయా గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు, పోలీసు సిబ్బంది, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూమిపై సర్పంచ్ భర్త కన్ను!

**- 10 గుంటల భూమిని ఆక్రమించుకున్నారంటూ గ్రామస్థుల ఆరోపణ.**

**- సర్వే చేసి ఆక్రమణను తొలగించాలని తహశీల్దార్‌కు వినతి**

**- ఎస్ హెచ్జి భవనాన్ని గ్రామకంఠం స్థలంలోనే నిర్మించాలని డిమాండ్.**



**లోకల్ గైడ్/తాండూర్ :** పెద్దేముల్ మండలంలోని గాజీపూర్ గ్రామంలో గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురైందంటూ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని హనుమాన్ మందిరం వెనుక ఉన్న సుమారు 10 గుంటల గ్రామకంఠం భూమిని సర్పంచ్ భర్త పట్లోళ్ల లాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి కలిసి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు, ఉప సర్పంచ్ ఎల్లప్ప, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు బుధవారం పెద్దేముల్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... సర్పంచ్ భర్త పట్లోళ్ల లాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి ఇరువురు కలిసి హనుమాన్ మందిరం వెనుక ఉన్న గ్రామకంఠం భూమిని ఆక్రమించి దొడ్లుగా వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ భూమిపై అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి, గ్రామకంఠం భూమి హద్దులను నిర్ధారించాలని వారు కోరారు. అంతేకాకుండాగ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన మహిళా సమైక్య భవనాన్ని శిఖం భూమిలో నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామ అవసరాల కోసం అందుబాటులో ఉన్న గ్రామకంఠం భూమిలోనే ఈ భవనాన్ని నిర్మించాలని వారు కోరారు. ఇందుకోసం ప్రభుత్వ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని అధికారులు స్వయంగా పరిశీలించి నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామకంఠం భూమిని పూర్తిగా సర్వే చేసి, హద్దులను గుర్తించి, ఆక్రమణకు గురైనట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరప్ప, సాయన్న గౌడ్, భీమప్ప, ముస్తఫా, వీరేందర్, లాలప్ప, వెంకటయ్య, శేఖర్, శ్రీనివాస్, వెంకటయ్య, తిప్పన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రసాయన ఎరువులను వదిలి ప్రకృతి వ్యవసాయం చేయాలి

**తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండా రెడ్డి.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్):** రైతులు రసాయన ఎరువులను వదిలి ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో రైతులకు ఆధునిక వ్యవసాయం, సాంకేతికతపై అవగాహన సదస్సును ( కిసాన్ మేళా ) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు పంటల వైవిధ్యీకరణ, ప్రత్యామ్నాయ పంటలు, సుస్థిర వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను తెలియచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించేందుకు ఎంతో కృషి చేసిందని తెలిపారు. కోహెడ మార్కెట్ అత్యాధునిక సౌకర్యాలతో రూపు దిద్దుకుంటుందని, త్వరలోనే ఈ మార్కెట్ రైతులకు అందుబాటులోకి రానుందని తెలిపారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ... ప్రతి ఒక్క రైతు సాయిల్ హెల్త్ మేనేజ్మెంట్ మీద అవగాహన కల్పించుకొని సాయిల్ హెల్త్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షల ద్వారా ఆ నేలకు అనుగుణమైన పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి సుజాత, జిల్లా పిడి ఆత్మ మధు మోహన్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# లబ్ధిదారు ఒకరు.. లబ్ధి పొందింది మరొకరు!

**- కల్యాణలక్ష్మి చెక్కు చేతులు మారిందెలా..**

**- ఒకే పేర్లతో రెండు కుటుంబాలు..**

**అధికారుల వెరిఫికేషన్‌పై అనుమానాలు**

**- అసలు లబ్ధిదారుకు అందని ప్రభుత్వ సాయం**

**- సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితుల డిమాండ్**



**లోకల్ గైడ్/తాండూర్:** : ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి అందిస్తున్న కల్యాణలక్ష్మి పథకం విషయంలో పెద్దేముల్ మండల పరిధిలోని పాషాపూర్, రాంసింగ్ తండాలో గందరగోళం నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయం బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే పేర్లతో రెండు కుటుంబాలకు చెందిన మహిళలు ఉండటంతో అసలు లబ్ధిదారుకు అందాల్సిన కల్యాణలక్ష్మి సాయం మరొకరి చేతికి వెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.రాంసింగ్ తండాకు చెందిన సునీత రాథోడ్‌కు 2025లో వివాహం జరిగింది. ఆమెకు కల్యాణలక్ష్మి పథకం కింద సాయం మంజూరైనప్పటికీ, ఆ సాయం అసలు లబ్ధిదారుకు కాకుండా మరో వ్యక్తికి చేరినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే పాషాపూర్ గ్రామంలో కూడా అదే పేరుతో ఓ మహిళ ఉండటంతో ఈ గందరగోళం ఏర్పడినట్లు తెలుస్తోంది.బాధితుల వివరాల ప్రకారం.. అసలైన లబ్ధిదారు రాథోడ్ శాంతాబాయి, భర్త గేమ్యా నాయక్. వీరి నివాసం రాంసింగ్ తండా. అయితే ఇదే పేరుతో ఉన్న రాథోడ్ శాంతాబాయి, భర్త శంకర్, పాషాపూర్ గ్రామానికి చెందిన మరో మహిళ కల్యాణలక్ష్మి చెక్కును ఉపసంహరించుకున్నట్లు బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.కాగాకల్యాణలక్ష్మి దరఖాస్తు ప్రక్రియలో భాగంగా రెవెన్యూ అధికారులు, ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ తదితరులు క్షేత్రస్థాయిలో పంచనామా, వెరిఫికేషన్ నిర్వహించినట్లు బాధిత కుటుంబం చెబుతోంది. ఒకే పేర్లతో ఇద్దరు వ్యక్తులు ఉన్న సందర్భంలో ఆధార్, భర్త పేరు, గ్రామం, కుటుంబ వివరాలు, చిరునామా తదితర అంశాలను పరిశీలించాల్సి ఉన్నప్పటికీ, అసలు లబ్ధిదారుకు బదులుగా మరో వ్యక్తి చెక్కును ఎలా పొందారనే అనుమానాలు తలెత్తుతున్నాయి.అసలు లబ్ధిదారు రాంసింగ్ తండాకు చెందినవారు కాగా, చెక్కును ఉపసంహరించుకున్న వ్యక్తి పాషాపూర్ గ్రామానికి చెందినవారని బాధితులు పేర్కొంటున్నారు. దీంతో అధికారులు నిర్వహించిన వెరిఫికేషన్ ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తమకు రావాల్సిన ప్రభుత్వ సాయం మరో వ్యక్తి చేతికి ఎలా వెళ్లిందో అధికారులు స్పష్టం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, కల్యాణలక్ష్మి సాయం అందేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**సురసముద్రం చెరువు వద్ద ఏర్పాట్ల కై పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్మన్ గీతా ఆచారి**

**నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన**





**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 9:** వినాయక చవితి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సురసముద్రం చెరువు వద్ద వినాయక నిమజ్జన ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గీత ఆచారి తో కలిసి నిమజ్జన పరిసరాలను పరిశీలించిన చైర్మన్.. భక్తులు, ఉత్సవ కమిటీలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. వినాయక నిమజ్జన సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు, యువత పాల్గొనే అవకాశం ఉన్నందున చెరువు పరిసరాల్లో భద్రతా చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, రాకపోకలకు అంతరాయం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు, నిమజ్జనానికి అనుకూలమైన ప్రదేశం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చైర్మన్ పత్య నాయక్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముక్తాల వెంకటయ్య, ఎనుముల రమేష్, ఎర్రవోలు మహేష్, అనూష, శ్రీశైలంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, ధోని, శివ తదితరులు పాల్గొన్నారు. మొదటి పేజీ బ్యానర్ హెడ్‌లైన్ "వినాయక నిమజ్జనానికి సురసముద్రం సిద్ధం!" నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష.. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

# కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**బేగంబజార్ సెంట్రల్ జోన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీ మల్లు రవి**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి**



లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 9: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ చేసినట్లు పేర్కొంటున్న అనుచిత, అవమానకర వ్యాఖ్యలపై నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి బేగంబజార్ సెంట్రల్ జోన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రిని ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శల పరిధిని దాటి వ్యక్తిగతంగా అవమానించేలా ఉన్నాయని ఎంపీ మల్లు రవి తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రజా జీవితంలో ఉన్న రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరిచి, సమగ్ర విచారణ చేపట్టాలని ఎంపీ పోలీసులను కోరారు. భారతీయ న్యాయ సంహిత--2023లోని వర్తించే సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేసి, విచారణ అనంతరం చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని మల్లు రవి పోలీసులను కోరినట్లు తెలిపారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు స్వేచ్ఛ ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చట్టపరమైన హద్దులను దాటకూడదని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎలుగొండ మధుసూదన్‌రెడ్డి, ఆమనగల్లు మాజీ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ గుర్రం కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## జన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బైరంపల్లి నాయకులు..

**పేపర్ సేనన్న జన్మది నానాన్ని గన్నగా నిర్వహించిన యువజన సంఘం నాయకులు..**

**పేద ప్రజల బడుగు బలహీన. వర్గాల అభిమాన నాయకుడు పేపర్ సేనన్న...**




**లోకల్ గైడ్ న్యూస్ 09 కొందుర్గ్ :** జననేత ప్రముఖ నాయకులు పాత్రికేయులు పేద ప్రజల అభిమాన నాయకుడు పేపర్ సేనన్న ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు కొందుర్గ్ మండలంలోని భైరశీపల్లి గ్రామంలోని యువజన సంఘం నాయకులు ఆయన నివాసానికి చేరుకొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.. తమ అభిమాన నాయకుణ్ణి చేసిన సేవలను గుర్తుకు చేసుకుని చాలా కృతజ్ఞతలు తెలిపారు...ఆయన నకు వారు గజామలతో సత్కరించి పుట్టిన రోజు సంబరాన్ని. చాలా చక్కగా నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదల సంక్షేమం కోసం గ్రామాల మంచి నీటి సమస్యల కోసం పేపర్ సేనన్న యువ సేనా ద్వారా రాబోవు రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని ఆయన అభిమానులతో ముచ్చటగా మాట్లాడుతూ తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నబొక్కి చిన్న చెద్రయ్య ,చింతకింది సిద్దు చిన్నబిక్కి శ్రీకాంత్ చిన్నబిక్కి ప్రసాద్ అరుణ్కుమార్, ,ఖండివనం యాదయ్యా చింతకింది రవీందర్, చిన్నబిక్కి భాస్కర్, ,ఖండివనం రమేష్,పెద్దబొక్కి నర్సింలు, చిన్నబొక్కి రమేష్, పెద్ద బొక్కి ప్రభాకర్, వంశీ,పాల్గొన్నారు..

## కల్యాణ మంటపానికి భూమి పూజ చేసిన ఎంపి అరుణ



**నారాయణపేట సెప్టెంబర్ 9 :** నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం నేరెడ గం గ్రామం సిద్ధలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కల్యాణ మంటపం నిర్మాణానికి పాలమూరు ఎంపీ డి కే అరుణ భూమి పూజ నిర్వహించారు.అంతకు ముందు సిద్ధి లింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి చేస్తానని ఎంపి అరుణ అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పంచమ సిద్ధ లింగేశ్వర స్వామి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్, బలరాం రెడ్డి,లక్ష్మీ కాంత్ రెడ్డి,లక్ష్మీ శ్యామ్ సుందర్, సీనియర్ నాయ కులు విద్య సాగర్, మండల అధ్యక్షులు జయ నంద్ రెడ్డి , నల్లే నర్స ప్ప ,కేశవ రెడ్డి , భాస్కర్ గ, బాల్రెడ్డి ,కిరణ్, సర్పంచ్ దాసరి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.భూమి పూజ చేసిన ఎంపి అరుణ

# కాళోజి బాటలోనే భావితరం

**వాగొడ్డు తండా పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం**



**టేకులపల్లి, సెప్టెంబర్ 9, లోకల్ గైడ్ న్యూస్ :** తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా టేకులపల్లి మండలం వాగొడ్డు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మ నాయక్ మాట్లాడుతూ.. కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ప్రజా సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లి, ప్రజల్లో చైతన్యం కలిగించిన ప్రజాకవిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాళోజి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ భాష మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించి గౌరవించాలని లక్ష్మ నాయక్ సూచించారు. విద్యార్థులు తెలుగు భాషపై మక్కువ పెంచుకొని పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, కాళోజి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజం పట్ల బాధ్యత కలిగిన మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులకు తెలంగాణ భాషా దినోత్సవ ప్రాముఖ్యత, కాళోజి జీవితం, సాహిత్య సేవలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ భాషపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు మాలోత్ రాణి, మాలోత్ చైతన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు గుడిసె యాదయ్యని పరామర్శించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): తల్లిని కోల్పోవడం బాధాకరమైనప్పటికీ మనోధైర్యాన్ని తెచ్చుకొని కుటుంబ సంక్షేమం కోసం పాటుపడాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ కు చెందిన బిజెపి నాయకులు, రాజేంద్రనగర్ సర్కిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య మాతృమూర్తి గొల్ల యాదమ్మ ఆగస్టు 31వ తేదీన మరణించారు. ఈ సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ లో జరిగిన దశదినకర్మలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు వై శ్రీధర్, బాబురావులు పాల్గొన్నారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి దశదినకర్మలో పాల్గొని యాదమ్మ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రఘు ముదిరాజ్, రాజేష్ యాదవ్, పంబాల రాజు, యాదయ్య, ఎన్ రాము యాదవ్, శీలం తిరుపతిరెడ్డి, జగదీష్, వెంకట్ రెడ్డి, వీర్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి సాహిత్యం ప్రజా జీవనానికి అద్దం

**అదనపు కలెక్టర్ విక్టర్**



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 9 లోకల్ గైడ్ :** ప్రజాకవి కాళోజి నారాయణరావు సాహిత్యం ప్రజల జీవన విధానానికి, ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టిందని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. కాళోజి ఆలోచనలు, రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విక్టర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల సమస్యలకు బలమైన స్వరం అందించారని అన్నారు. తెలంగాణ సమాజంలో సామాజిక చైతన్యం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి సామాజిక న్యాయం కోసం కాళోజి చేసిన పోరాటం, ఆయన సాహిత్య సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాళోజి రచనల్లో సామాన్య ప్రజల జీవితం, వారి సమస్యలు, ఆకాంక్షలు ప్రతిబింబించాయని అదనపు కలెక్టర్ తెలిపారు. సమాజంలో నెలకొన్న అసమానతలపై తన రచనల ద్వారా ప్రశ్నిస్తూ, ప్రజల్లో చైతన్యం కలిగించిన మహనీయుడిగా కాళోజి నారాయణరావు నిలిచారని అన్నారు. ఆయన సాహిత్య స్ఫూర్తిని యువత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు ప్రజల కోసం నిరంతరం గొంతెత్తిన ప్రజాకవిగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్నిసంపాదించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పాండు, డీఎంహెచ్ఓ వెంకటేష్, ఆర్డీఓ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, అసిస్టెంట్ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు సాపా శివరాములు, కొంగర వెంకటి, నాగభూషణం, ఎంబీసీ నాయకులు శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

RNI NO. APBIL/2013/50718 | LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం

### ఢిల్లీలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ భేటీ






**లోకల్ గైడ్ ఆమనగల్లు -- సెప్టెంబర్ 9:** న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన పాలన, సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ప్రతినిధులు న్యూఢిల్లీలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని జవహర్ వ్యాపార భవన్‌లో ఉన్న కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కమిషన్ సభ్యులు కాకి రంగరాజ్, ఆసిఫ్ అలీ పాల్గొన్నారు. తెలంగాణలోని స్థానిక సంస్థల ఆర్థిక, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజలకు అత్యంత చేరువగా పనిచేసే స్థానిక సంస్థలని, వాటికి తగిన ఆర్థిక వనరులు, పరిపాలనా సహకారం అందించడంతో పాటు సిబ్బంది సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తే మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని సమావేశంలో చర్చించారు. అలాగే స్థానిక సంస్థలకు అవసరమైన నిధుల సమీకరణ, పరిపాలనా వ్యవస్థను పటిష్టం చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేలా స్థానిక పాలనను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ చైర్‌పర్సన్ ఐఏఎస్ రాధా, కమిషన్ సభ్యులు ఆల్కా మిట్టల్, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థలకు ఆర్థిక, పరిపాలనా పరంగా మరింత బలం చేకూర్చి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆసిఫ్ అలీ (కడ్తాల్) తెలిపారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ 112వ జయంతి వేడుకలు



**గండిపేట, సెప్టెంబర్ 9 లోకల్ గైడ్ :** తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలు తెలంగాణ రాజేంద్రనగర్ సర్కిల్ డివిజన్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.కాళోజీ నారాయణరావు జన్మదినమైన సెప్టెంబర్ 9ను పురస్కరించుకొని తెలంగాణ పోలీస్ అకాడమీ ఏకశిల భవనంలో ఏర్పాటు చేసిన కాళోజీ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి, అకాడమీ అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ సమాజానికి, తెలుగు భాషకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, బాధలు, సామాజిక సమస్యలను తన రచనలు, కవితల ద్వారా ప్రజలకు చేరువ చేసిన ప్రజాకవి కాళోజీ అని పేర్కొన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కాళోజీ కీలక పాత్ర పోషించారని, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు తన సాహిత్యాన్ని ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించారని గుర్తుచేశారు. ప్రజల పక్షాన నిలబడి, అన్యాయాన్ని ప్రశ్నించి, సామాజిక చైతన్యానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కాళోజీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు మురళీధర్, ఐపీఎస్, వెంకటేశ్వర్లు, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్, యార్లగడ్డ రాంబాబు, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, కృష్ణ, తోట శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మహేష్, చైతన్య, ఫణి, నహీర్, ప్రవీణ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళులు అర్పించారు

## అన్ని రాజకీయ పార్టీలతో ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, పలువురు బిఎల్వోలు సూపర్వైజర్ లతో బుధవారం అదనపు కలెక్టర్ చంద్రయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ అంశం,బిఎల్ఓలు,బిఎల్ఓ సూపర్వైజర్ ల సమావేశాల నిర్వహణ,అనామలిస్,నో మ్యాపింగ్ అంశాలకు సంబంధించిన వివరణలు,బిఎల్ఓల ద్వారా ఎలక్టర్స్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించడం,ఎస్ఐఆర్ కు సంబంధించిన షెడ్యూల్,ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై పలు సూచనలు చేశారు.ప్రతి ఒక్కరు తమ షెడ్యూల్ ప్రకారం చర్యలు తీసుకొని,సంబంధిత పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా అనామలిస్ నో మ్యాపింగ్ కు సంబంధించి ప్రజలకు అందిన నోటీసులలో సూచించిన విధంగా,ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా విధి విధానాల ప్రకారం పేర్కొన్న11రకాల డాక్యుమెంట్లలో ఏదైనా ఒక చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్‌ను తప్పనిసరిగా తీసుకొని,విచారణకు కేటాయించిన తేదీన సంబంధిత వ్యక్తులు హాజరు అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.నోటీసులు అందుకున్న సంబంధిత ప్రజలు తప్పనిసరిగా హాజరై,తమ వద్ద ఉన్న సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించి సహకరించాలని ఆయన కోరారు.ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు,బిఎల్ఓ లు తమ పరిధిలోని ప్రజలకు తెలియజేసి,ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియకు హాజరయ్యేలా అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా,పారదర్శకంగా,విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలు,ప్రజాప్రతినిధులు,బిఎల్ఓలు,బిఎల్ఓల సూపర్వైజర్లు సహకరించాలని ఆయన కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలి

### మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 9 లోకల్ గైడ్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వై. గిరి సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమన్వయంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వినియోగం వల్ల నీటి వనరులు, పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉందని తెలిపారు. పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పూజా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రజలకు సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని అధికారులు కోరారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసయ్య, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి కె. రవిదాస్, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ బి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలి ఎథిక్స్ కమిటీ సమావేశం




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 లోకల్ గైడ్ :** హైదరాబాద్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో సహచర ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కౌన్సిల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ రోజు సాయంత్రం 4 గంటలకు శాసన మండలి ఎథిక్స్ కమిటీ సమావేశం జరగనుంది.ఎథిక్స్ కమిటీ చైర్మెన్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యల సారాంశంపై సమావేశంలో కమిటీ సభ్యులు చర్చించనున్నారు. వ్యాఖ్యలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ చర్చించే అవకాశం ఉంది.

# ఎస్ఐఆర్ ధ్రువపత్రాల పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026లో మ్యాపింగ్ కాని,అనామలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం నర్వ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నోటీసుల జారీ,విచారణ ప్రక్రియలను వేగవంతం చేసి నిర్ణీత గడువుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియ నిర్వహించాలని,బూత్ స్థాయి అధికారులు,బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటర్లకు అవగాహన కల్పించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని టేకుమట్ల గ్రామంలో తహసిల్దార్ వనజా రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాబు లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ






నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కుందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసిల్దార్ తో కలిసి సందర్శించి తరగతి గదులు,మధ్యాహ్న భోజన నాణ్యత,పరిసరాలను పరిశీలించారు.విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని,మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అనంతరం వేలాల గ్రామంలో ఇసుక రీచ్ నుండి ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్.వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఇసుకను పారదర్శకంగా,అధికారికంగా అందించడం జరుగుతుందని తెలిపారు.ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు బుకింగ్ ప్రకారం నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా,నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న జిల్లాలలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అన్నారు.బుధవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,అటవీ,ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలలో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి,వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని తెలిపారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించి,జిల్లాలలో పర్యాటక ప్రదేశాల ప్రచారం,అభివృద్ధి కోసం ఆసక్తి కలిగిన యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని,పర్యాటక ప్రాంతాలను ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ చెక్ పవర్ పై ప్రయోగం చేయొద్దు

### సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

**నారాయణపేట సెప్టెంబర్ 9 :** ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌పై ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు మరింత గంద రగోళానికి దారితీస్తాయనీ ఆ ప్రయత్నం విరమించు కోవాలని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గవినోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవ ర్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకురావాలని భావిస్తున్న కొత్త నిబంధన లు సర్పంచులను మరింత ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉన్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్‌ల చెక్ పవ ర్‌ను రద్దు చేయకుండా, సర్పంచ్ సంతకం చేసిన తర్వాత వారం రోజుల్లోపు ఉప సర్పంచ్ తప్పనిసరిగా సంతకం చేయాలని, అలా చేయని పక్షంలో సర్పంచ్ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రొసీ డింగ్స్ తీసుకొని నిధులు డ్రా చేసుకునే విధానం తీసు కురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంద ని ఆయన అన్నారు.ఇది సమస్యకు పరిష్కారం కాదని, సర్పంచులను మరింత ఇబ్బందులకు గురిచేసే చర్య మాత్రమేనని అన్నారు.“ప్రజలు ఎన్నుకు న్న సర్పంచ్ ఒక చెక్కు కోసం వారం రోజుల పాటు ఉప సర్పంచ్‌ను అడుక్కో వాలా? వారం రోజుల తర్వాత జిల్లా కలెక్టర్‌ను అడుక్కోవాలా? ఇదేనా సర్పంచ్‌ల పట్ల ప్రభుత్వాని కి ఉన్న గౌరవం?” అని ఆయన ప్రశ్నించారు.గ్రామాల అభివృద్ధి పనుల ను ముందుకు తీసుకెళ్లాల్సి న సర్పంచ్‌లకు ప్రతి విష



యంలోనూ అడ్డంకులు సృష్టించడం వల్ల గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ప్రజలు ఎన్నుకు న్న స్థానిక ప్రజాప్రతినిధు లకు నిధుల వినియోగంలో స్పష్టమైన అధికారాలు, బాధ్యతలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విషయంలో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తే, సర్పంచ్‌లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్పష్టమైన, శాశ్వతమైన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కొత్త నిబంధనల పేరుతో సర్పం చ్‌లను అధికారుల చుట్టూ తిప్పే విధానాన్ని తీసుకురా వద్దని ప్రభుత్వాన్ని కోరారు.“సర్పంచ్ అంటే ప్రజలు ఎన్నుకున్న గ్రామ నాయకు డు. గ్రామ అభివృద్ధికి బాధ్యత వహించే సర్పంచ్ ను ప్రతి చిన్న పనికీ ఇత రుల అనుమతి కోసం తిరిగే పరిస్థితిలోకి నెట్టడం సరికాదు. గ్రామ పంచాయ తీల్లో పరిపాలన సజావుగా సాగేందుకు ప్రభుత్వం స్పష్ట మైన విధానాన్ని రూపొం దించాలి” అని అన్నారు.కాబట్టి తెలంగాణ ప్రభు త్వం ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విషయంలో సర్పంచ్ లకు ఇబ్బంది కలగకుండా, గ్రామ పంచాయతీల అభి వృద్ధికి ఎలాంటి ఆటంకం లేకుండా తక్షణమే తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఫోటో రైట్ అప్:10.గవినోళ్ళ శ్రీనివాస్

# హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాఎన్నికల నోటిఫికేషన్

హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ న్యూస్) : రెడ్ క్రాస్ సొసైటీ, సుబేదారి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఇన్చార్జ్ చైర్మన్ ఎం.దాన కిషోర్, ఐఏఎస్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, చాహత్ బాజ్ పాయ్ నేతృత్వం లో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు గాను ఎన్నికల అధికారిగా,జి ఎం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ హనుమకొండ జిల్లా : బి. నవీన్ కుమార్ ను నియమించినట్లు తెలిపారు. ఎలక్షన్ అధికారి: బి. నవీన్ కుమార్ బుధవారం రోజున హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం ను సందర్శించి రెడ్ క్రాస్ ఎలక్షన్ సెల్ రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కి సంబందించి మొత్తం 9853 మంది ఓటర్లున్నారని రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. 1) 09-09 -2026 రోజున కలెక్టరేట్ లోని ఎఫ్ 2 డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, రెడ్ క్రాస్ ప్రాంగణం, డిపిఆర్ఓ హనుమకొండ ప్రాంగణం, ఎం ఆర్ ఓఆఫీస్ ప్రాంగణం లో ఎన్నికల నోటిఫికేషన్ ప్రదర్శన.09-09 -2026 నుండి 14-09 -2026 వరకు కలెక్టరేట్ లోని ఎఫ్ 2 డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, రెడ్ క్రాస్ ప్రాంగణం ప్రదేశాల్లో ఓటర్ల జాబితా ప్రదర్శన చేసి అభ్యంతరాలను ఆహ్వానించడం.2)15 సెప్టెంబర్ 2026 మంగళవారం రోజున




సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ల జాబితాలో చేర్పులు/సవరణల కోసం అభ్యర్థనలు సమర్పించడం.3)16 సెప్టెంబర్ 2026 ఓటర్ల జాబితా పరిశీలన, ఆమోదం కోసం రాష్ట్ర శాఖకు అప్పీళ్లు సమర్పించడం.4)19 సెప్టెంబర్ 2026 రోజున ఎన్నికల నోటిఫికేషన్/షెడ్యూల్ ప్రచురణ,తుది ఓటర్ల జాబితా ప్రచురణ.5).నామినేషన్ దాఖలు తేదీ ఉ సమయం:24 సెప్టెంబర్ 2026, ఉదయం 10:00- మధ్యాహ్నం 1:00. ప్రతి నామినేషన్ను ఇద్దరు అర్హత కలిగిన సభ్యులు ప్రతిపాదించాలి / సమర్థించాలి.6)నామినేషన్ల పరిశీలన (ూఎతీబఱఅఎ) 25 సెప్టెంబర్ 2026, ఉదయం 10:00 --మధ్యాహ్నం 1:007 ) నామినేషన్ల ఉపసంహరణ 26 సెప్టెంబర్ 2026, ఉదయం 10:00 -- మధ్యాహ్నం 1:008 ) పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ 26 సెప్టెంబర్ 2026, మధ్యాహ్నం 3:00 గంటలకు9)ఎన్నికల తేదీ (అవసరమైతే) 4 అక్టోబర్ 2026, ఉదయం 8:00 -- మధ్యాహ్నం 3:0010 ) ఓట్ల లెక్కింపు 4 అక్టోబర్ 2026, సాయంత్రం 4:00 గంటల నుండి,11 ) ఫలితాల ప్రకటన 4 అక్టోబర్ 2026--ఓట్ల లెక్కింపు అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన మేనేజింగ్ కమిటీ మెంబర్లకు ఓటింగ్ నిర్వహించి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ మెంబెర్లను ఎన్నుకోనున్నట్లు ఎన్నికల అధికారి: బి. నవీన్ కుమార్ తెలిపారు..... సూచనలు:1) ఎన్నికల ప్రక్రియ జరుగు స్థలము : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సుబేదారి, హనుమకొండ ఆవరణ 2) సొసైటీ ఓటరు జాబితా కావల్సిన వారు ఈ నెల 20 -9 -2026 రోజు నుండి రూ. 2000 /-చెల్లించి పొందాలన్నారు. 3)తేది: 23 సెప్టెంబర్ 2026 నామినేషన్ పత్రములు బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి నామినేషన్ పత్రములు రెడ్ క్రాస్ కార్యాలయం లో లభించును. 4 ) ప్రతి అభ్యర్థికి గరిష్ఠంగా రెండు నామినేషన్లు మాత్రమే ఆమోదించబడతాయి.5 ) నామినేషన్ పత్రములుతో పాటు రూ 10000/- నాన్ రీఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్.ఎన్నికల అధికారి జి ఎం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, హనుమకొండ,వారు తెలియజేశారు.

## బాల్యవివాహాలకు సహకరించిన వారిపైనా కేసులు : ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం, భద్రాద్రి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్) :** బాల్యవివాహాలు నిర్వహించినా, వాటికి సహకరించినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. బాల్యవివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థల సభ్యులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యవివాహాలు నిర్వహించిన, సహకరించిన వారిపై బాల్యవివాహ నిరోధక చట్టంతో పాటు పోక్సో చట్టం కింద కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ లేదా డయల్ 100కు, అలాగే జస్ట్ రైట్స్ సంస్థకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి. రాజేష్, సభ్యులు మోహన్, మాన్సింగ్, రవిచంద్ర, నాగేంద్రబాబు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి.



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ కవి,రచయిత,సామాజిక చైతన్యవేత్త,ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్,కమిషనర్ లు మాట్లాడుతు కాళోజీ తెలంగాణ ప్రజల జీవన విధానం,వారి సమస్యలు,ఆకాంక్షలు,సామాజిక పరిస్థితులను తన రచనల ద్వారా ప్రజలకు చేరువ చేసిన గొప్ప ప్రజాకవి అని పేర్కొన్నారు.అన్యాయం,అక్రమాలు,దోపిడీ,సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా తన కలాన్ని ఒక ఆయుధంగా మలుచుకొని ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలిపారు.తెలంగాణ భాష,యాస,సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని,ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు. అనంతరం కాళోజీ నారాయణరావు గారి జీవిత విశేషాలు,సాహిత్య సేవలు,ప్రజా ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర గురించి మున్సిపల్ సిబ్బందికి వివరించారు.ప్రజల పట్ల బాధ్యత,సామాజిక స్పృహ,సమానత్వం,మానవతా విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఆయన ఆశయాలు,స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని,ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ దావా స్వాతి,కౌన్సిలర్లు చింతల వసంత,జంగం కల్పన,పోలు ఉమాదేవి,నిజామోద్దిన్,డీకొండ పద్మావతి,మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,మేనేజర్ మజహర్,డిఈ సుమతి,ఎఈ నిఖిల్,ఆర్ఓ భుజంగరావు,వి ప్రవీణ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయం




దక్షిణ కాచిగా పిలువబడి ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను సతీ సమేతంగా దర్శించుకున్న తెలంగాణ, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ హనుమంత రావు ఆలయ ఈ వో దీప్తి పూర్ణ మేరాలతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు

## భద్రాచలంలో రెస్టారెంట్లపై ప్రత్యేక తనిఖీలు

### రెస్టారెంట్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ




**భద్రాచలం, భద్రాద్రి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్) :** భద్రాచలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ. శరత్ ఆధ్వర్యంలో రెస్టారెంట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 12 రెస్టారెంట్లను తనిఖీ చేయగా, ఆహార భద్రతా నిబంధనలు పాటించని 7 రెస్టారెంట్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని 15 కిలోల గ్రేవీ, 20 కిలోల మాంసం, 3 కిలోల మసాలా పేస్ట్ కలిపి మొత్తం 38 కిలోల ఆహార పదార్థాలను డిస్కార్డ్ చేశారు. లోపాలను సరిదిద్దుకునేందుకు సంబంధిత రెస్టారెంట్లకు 15 రోజుల గడువు ఇచ్చారు. ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయడం, వంట ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, నాణ్యమైన ముడి పదార్థాలను వినియోగించడం, ఎఫ్‌ఎస్ఎస్ఏఐ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు.

## అంకిరెడ్డి గూడెం అంగన్వాడి కేంద్రం లో జాతీయ పోషణ వారోత్సవాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి,చౌటుప్పల్, సెప్టెంబరు 9 (లోకల్ గైడ్):** చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామం లోని అంగన్వాడి సెంటర్ లో బుధవారం జాతీయ పోషణ మాసం బి పోషక ఆహార వారోత్సవాలు కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు నల్ల జయప్రద, చప్పిడి కల్పన ఆధ్వర్యంలో నిర్వహించారి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లందాస్ మహేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం( ఐ సి డి ఎస్ ), రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యం, పోషణ విద్యాభివృద్ధి గురించి ప్రవేశపెట్టిన పథకం అని ఈ పథకం ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తుల అనూష, దొడ్ల అండాలు, ఆశా వర్కర్ బొల్లు అండాలు , మహిళా సంఘ బంధం అధ్యక్షురాలు పెండెం లక్ష్మి, కోశాధికారి భీమగోని శోభ, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

## డీజే హంగామా వద్దు.. నిబంధనలు ముద్దు

### గణేష్ మండపాల నిర్వాహకులు, డీజే నిర్వాహకులకు సీఐ సాగర్, ఎస్సై గోపి సూచనలు




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 9, లోకల్ గైడ్ న్యూస్ :** సింగరేణి మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని కారేపల్లి పోలీస్ అధికారులు సూచించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల నిర్వాహకులు, డీజే నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ సాగర్, ఎస్సై గోపి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, పోలీస్ శాఖ సూచించే నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతకు సంబంధించిన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లు, విద్యుత్ పరికరాల విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీజే వినియోగంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ సాగర్, ఎస్సై గోపి స్పష్టం చేశారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని, నిర్ణీత సమయాల్లోనే డీజేను వినియోగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధాన రహదారుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నవరాత్రి వేడుకలను ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ సాగర్, ఎస్సై గోపి కోరారు. ప్రజలు కూడా పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు



**లోకల్ గైడ్/ సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణరావు తన కలం ద్వారా సమాజంలోని అసమానతలు, ప్రజల సమస్యలు, సామాజిక రుగ్మతలపై నిరంతరం పోరాడారని నాయకులు కొనియాడారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చింత సాయినాథ్, మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, జీవీ శ్రీనివాస్, మసూద్, కసిని శ్రీకాంత్, వెంకటేష్ బీఆర్ఎస్ నాయకులు,, పార్టీ కార్యకర్తలు పాల్గొని కాళోజీకి ఘన నివాళు లర్పించారు.

## క్రీడాపోటీల్లో సెయింట్ మెరీస్ పాఠశాల విద్యార్థులు సత్తా





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ లో నిర్వహిస్తున్న 70వ ఎస్ జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడాపోటీల్లో సెయింట్ మెరీస్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటి విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన వారిని పాఠశాల కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ కాసు శౌ రెడ్డి సత్కరించి అభినందించారు. బాలుర 14 సంవత్సరాల లోపు విభాగంలో జి మణిదీప్ లాంగ్ జంప్ లో మొదటి స్థానం దక్కించుకునాడు. డిస్క్ త్రో లో ఎం మణికరణ్ రెండవ స్థానం కైవసం చేసుకున్నాడు. 14 సంవత్సరాల లోపు బాలికల విభాగం కబడ్డీ లో రెండవ స్థానం, 17 సంవత్సరాల లోపు బాలికల విభాగం కో-కో లో రెండవ స్థానం దక్కించుకొని తమ సత్తా చాటారు. వీరిని క్రీడాకారులుగా తీర్చి దిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాకేష్ అహర్నిశలు శ్రమించి ముందువరుసలో నిలిపినందుకు గాను స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

### కాజీపేట ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి....వెల్లడి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ న్యూస్) :** రూ.85 లక్షల వరకు నగదు, 4 తులాల బంగారం వసూలు -- నకిలీ నియామక ఉత్తర్వులతో మోసం కాజీపేట: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగ యువత నుంచి భారీ మొత్తంలో నగదు, బంగారం, అసలు విద్యా సర్టిఫికెట్లు సేకరించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని కాజీపేట పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు మెట్టు ప్రవీణ్ కుమార్ (41), నిజామాబాద్ జిల్లా నివాసిగా గుర్తించారు. ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖలో వంటి ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి డబ్బులు వసూలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మోసం చేసిన విధానం నిందితుడు పేర్లతో ఉద్యోగాలు ఇప్పిస్తానని అభ్యర్థులను ఆకర్షించినట్లు పోలీసులు తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన వెబ్‌సైట్లు చూపిస్తూ, గతంలో జారీ అయిన ఉద్యోగ నియామక ఉత్తర్వులలో పేర్లు మార్చి నకిలీ ాజూజూజూశీఅఠఎవఠ ాతీఎవతీం, వీవఎశీతీఖఅఎబఎం తయారు చేసి అభ్యర్థులకు చూపించినట్లు వెల్లడైంది. అంతేకాకుండా మోసం మరింత నమ్మదగినదిగా కనిపించేలా అభ్యర్థులకు మెడికల్ టెస్టులు, పోలీస్ వెరిఫికేషన్ వంటి ప్రక్రియలు నిర్వహించినట్లు నటించినట్లు పోలీసులు తెలిపారు. అలాగో నిర్వహించే కోర్సులను ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన శిక్షణగా నమ్మించి పలువురు యువతను మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది.గుర్తించిన బాధితులు -- మోసం చేసిన మొత్తం ఇప్పటివరకు గుర్తించిన బాధితుల నుంచి సుమారు రూ.85 లక్షల నగదు, 4 తులాల బంగారం తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితుల నుంచి అసలు విద్యా సర్టిఫికెట్లు, ఉద్యోగ సంబంధిత పత్రాలు కూడా తీసుకున్నట్లు వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న వస్తువులు నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.18.22 లక్షల విలువైన నగదు మరియు ఇతర ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో:రూ.2 లక్షల నగదురెండు మొబైల్ ఫోన్లుబాధితులకు సంబంధించిన అసలు విద్యా సర్టిఫికెట్లు, ఉద్యోగ సంబంధిత పత్రాలునకిలీ ఉద్యోగ నియామక ఉత్తర్వులు తయారు చేసేందుకు ఉపయోగించిన పారదర్శక షీట్లు/ప్లాస్టర్, ఎల్లో హైలైటర్, తదితర వస్తువులు ఉన్నాయి.అదనంగా పలువురు బాధితులకు సంబంధించిన ముఖ్యమైన అసలు పత్రాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల దర్యాప్తుకాజీపేట ఏసీపీ శ్రీ పి. ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు, కాజీపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఇన్‌స్పెక్టర్ జే.శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరింత మంది బాధితులు ఉన్నారా, నిందితుడి మోసాల వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజలకు కాజీపేట పోలీసుల సూచనప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని, ద్వారా ఉద్యోగం వస్తుందని, ప్రత్యేక కోటాలో ఉద్యోగం ఇప్పిస్తామని లేదా ప్రభుత్వ అధికారులతో పరిచయాలు ఉన్నాయని చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన నియామక ప్రక్రియ, నోటిఫికేషన్లు, ఫలితాలు తదితర సమాచారాన్ని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారిక వెబ్‌సైట్లు, అధికారిక నోటిఫికేషన్ల ద్వారా మాత్రమే ధృవీకరించుకోవాలని సూచించారు. ఎవరైనా నకిలీ లేదా ఇతర అధికారిక పత్రాలు చూపించినప్పటికీ, వాటిని సంబంధిత శాఖ అధికారుల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పోలీసులు తెలిపారు. "ప్రభుత్వ ఉద్యోగానికి షార్ట్‌కట్ లేదు -- ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దు అని కాజీపేట పోలీసులు ప్రజలకు తెలియజేశారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా శాఖ

### జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**ఖమ్మం, సెప్టెంబరు,9: లోకల్ గైడ్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఖమ్మం జిల్లా శాఖకు సంబంధించి తదుపరి జిల్లా మేనేజింగ్ కమిటీ ఏర్పాటు కోసం సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుల వారు శ్రీ ఎ. శ్రీనివాస్, ముఖ్య ప్రణాళికాధికారి గారిని ఎన్నికల అధికారిగా నియమించడం జరిగింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 9 నుండి 14వ తేదీ వరకు తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మునిసిపల్ కమీషనర్, జిల్లా కలెక్టరేట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఖమ్మం జిల్లా శాఖ కార్యాలయములలోని నోటిసు బోర్డుపై ఓటర్ల జాబితా ప్రదర్శించబడుతుంది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు లేదా సవరణలకు సంబంధించిన అభ్యర్థనలు సెప్టెంబర్ 15, 2026 వరకు ముఖ్య ప్రణాళికాధికారి గారి కార్యాలయము, =శీశీఏ చీశీ: ఖీ-27, ×ఱుూజ, ఖమ్మం నందు స్వీకరించబడతాయి. అనంతరం రాష్ట్ర శాఖ పరిశీలన మరియు ఆమోదం కోసం అప్పీళ్లను సెప్టెంబర్ 16న సమర్పిస్తారు.తుది ఓటర్ల జాబితా మరియు ఎన్నికల నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 19, 2026న ప్రకటించడం జరుగును.ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సెప్టెంబర్ 24, 2026న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయాలి. ప్రతి నామినేషన్‌కు ఇద్దరు అర్హత కలిగిన సభ్యులు ప్రతిపాదకులు/మద్దతుదారులుగా ఉండాలి. ప్రతి నామినేషన్‌కు రూ.10,000/- తిరిగి చెల్లించబడని డిపాజిట్గా చెల్లించాలి.నామినేషన్ల పరిశీలన సెప్టెంబర్ 25న, నామినేషన్ల ఉపసంహరణ సెప్టెంబర్ 26న నిర్వహించబడుతుంది. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు తుది పోటీదారుల జాబితాను ప్రకటించడం జరుగును.ఎన్నికలు అవసరమైన పక్షంలో అక్టోబర్ 4, 2026న ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఓట్ల లెక్కింపు అదే రోజు సాయంత్రం 4.00 గంటల నుండి ప్రారంభమవుతుంది. ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం అదే రోజున ఫలితాలను ప్రకటించి, జిల్లా శాఖ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంతో పాటు చైర్మన్, వైస్-చైర్మన్, కోశాధికారి మరియు రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుని ఎన్నిక/ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుంది.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యులు, అర్హత కలిగిన ఓటర్లు మరియు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు పై షెడ్యూల్‌ను గమనించి, నిర్ణీత తేదీలలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

**జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి మరియు**

**జిల్లా ఎన్నికల అధికారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ**

**-- ఖమ్మం జిల్లా శాఖ**

## బస్తీల్లో విద్యుత్ దీపాలు వెలుగకా ఇళ్లలోకి విష పురుగులు వస్తున్నాయి.

## పండుగల పూటైనా విద్యుత్ దీపాలు వెలుగించారా...

### జీహెచ్ ఎంసి అధికారుల తిరుపై మండిపడుతున్న బి ఆర్ ఎస్ నాయకు లు.






రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): బస్సుల్లో విద్యుత్ దీపాలు వెలుగక పాములు ఇతర విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని, విద్యుత్ దీపాలు మరమ్మత్తులు చేయండి లేని చోట కొత్తవి ఏర్పాటు చేయాలని పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ ఎస్ వెంకటేష్, ఎన్ రాము యాదవులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం బాబుల్ రెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు..కనీసం పండుగ పూటైనా విద్యుత్ దీపాలకు మరమ్మత్తులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ జోన్ కాటేదాన్ డివిజన్ పరిధిలోని మోహన్ రెడ్డి నగర్, బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ , బృందావన్ కాలనీ, లాల్ బహదూర్ నగర్, ఆర్జున్ బస్తి (వడ్డెర బస్తీ), ఆదర్శనగర్, బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతం, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాలు వీధి దీపాలు లేక, ఉన్నవి వెలుగక పోవడంతో సాయంత్రం అయిందంటే చాలు ఆయా బస్తీల్లో అంధకారంలో జనాలు కొట్టుమిట్టాడుతున్నారని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు . బస్తీల్లో చీకటి పడంతో విషపురుగులు, పాములు ఇళ్లలోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారన్నారు. మరోవైపు డ్రైనేజీ, నిలిచిన నీటి కారణంగా దోమల తీవ్రత పెరిగి, చిన్న పిల్లలు, వయోవృద్ధులు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఈ సమస్యలపై జీహెచ్ఎంసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమన్నారు. అలాగే దరుహలుం మదర్సా నుండి శివరాంపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఒక్క వీధి దీపం కూడా వెలగడం లేదు. చీకటిని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు ఈ దారిలో వెళ్లే మహిళలను, పాదచారులను వేధింపులకు గురిచేస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో దొంగతనాల భయం కూడా తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఈ మార్గంలో పోలీసుల పెట్రోలింగ్ కూడా లేకపోవడం గమనార్హం. రేపు పొద్దున ఏదైనా జరగరాని ఘోరం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అని ఎస్. వెంకటేష్ సూటిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి మైసి రెడ్డి , గంజి రాజు , కొంపల్లి జగదీష్ , కార్మిక శాఖ విభాగ్ అధ్యక్షులు ఉప్పల్ శ్రీను , అశోక్ కుమార్ , రామస్వామి , సంరెడ్డి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి , ప్రదీప్ పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

### పీఎం సేతు, ప్రగతి పోర్టల్‌పై సమగ్ర వివరాలు విశ్లేషించాలి

### పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్‌పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం,సెప్టెంబర్- 09: లోకల్ గైడ్:** జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ లతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి 142 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం, ప్రభుత్వ భూములతో ల్యాండ్ బ్యాంక్ గుర్తింపు, పీపీపీ విధానంలో పర్యాటక ప్రాజెక్టులు, మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక, జ్ఞాన భారతం మిషన్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంతో పాటు, పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో గుర్తించిన వీకెండ్ గేట్‌వే పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌళిక వసతులు, రహదారులు, త్రాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, సమాచార కేంద్రాలు, తదితర సౌకర్యాలను కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాధాన్యత కలిగిన పర్యాటక ప్రాంతాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, అవసరమైన మౌళిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, పర్యాటక ప్రచారం తదితర అంశాలను స్పష్టమైన కాల పరిమితులతో పొందుపరచాలని తెలిపారు.జ్ఞాన భారతం మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అందుబాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులను గుర్తించాలని ఆదేశించారు. పర్యాటక అభివృద్ధితో పాటు నైపుణ్యాభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, ఇతర స్కిల్లింగ్ సంస్థల ఇన్‌చార్జీలు, డీఆర్డీఏ అధికారులు కలిసి పీఎం సేతు, ప్రగతి పోర్టల్‌కు సంబంధించిన వివరాలను సమగ్రంగా విశ్లేషించాలని ఆదేశించారు. ఆయా పోర్టల్లలో అందుబాటులో ఉన్న అవకాశాలు, నైపుణ్య శిక్షణకు సంబంధించిన కార్యక్రమాలు, జిల్లాకు ఉపయోగపడే అంశాలను గుర్తించి నివేదిక అందించాలని సూచించారు.పర్యాటక ప్రాంతాల్లో స్థానిక యువతకు గైడ్‌లు, హాస్పిటాలిటీ, ఫుడ్ సర్వీసెస్, టూరిజం సంబంధిత ఇతర నైపుణ్యాల్లో శిక్షణ అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యువతను పర్యాటక రంగంతో అనుసంధానం చేసేందుకు యూత్ టూరిజం క్లబ్‌లను ప్రోత్సహించాలని సూచించారు.జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక గుర్తింపు, బ్రాండింగ్‌ను అభివృద్ధి చేసి, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం శాఖల మధ్య సమన్వయం పెంచాలని, ప్రతి అంశంపై స్పష్టమైన బాధ్యతలు అప్పగించి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో సమీక్షలో జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి నిలయంలో త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థికి ప్రతిభా పురస్కారం

సాంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో బి. జతిన్ కుమార్ రెడ్డికి మూడో స్థానం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)** చింతల్‌లోని త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి బి. జతిన్ కుమార్ రెడ్డి సాంస్కృతిక పోటీలో ప్రతిభ చాటుతూ పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చాడు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన తెలుగు భాషా, సాంస్కృతికోత్సవం2026లోభాగంగానిర్వహించిన సాంప్రదాయ వస్త్రధారణ పోటీలో జతిన్ కుమార్ రెడ్డి మూడో బహుమతి సాధించాడు. ఆరో తరగతి చదువుతున్న జతిన్ కుమార్ రెడ్డి సంప్రదాయ వస్త్రధారణతో పాటు తన ప్రత్యేక ప్రదర్శనతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నాడు. పోటీలో ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో మాజీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి చేతుల మీదుగా జతిన్ కుమార్ రెడ్డి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నాడు. కార్యక్రమంలో సెంట్రల్ పైన్స్ ఆఫీసర్ (సీఎస్ఓ) సుబ్బారావు, సెంట్రల్ రిసోర్స్ ఆఫీసర్ (సీఆర్ఓ) వెంకటరావు పాల్గొని విద్యార్థిని అభినందించారు. జతిన్ కుమార్ రెడ్డి సాధించిన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శిరీషా హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి సాంస్కృతిక వేదికలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. జతిన్ కుమార్ రెడ్డి ప్రతిభను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థి ప్రతిభతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కొలన్ హనుమంత రెడ్డి మాతృమూర్తి అంత్యక్రియలకు హాజరైన నాయకులు

కొలన్ సులోచనకు పలువురు నాయకుల నివాళి.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి అంత్యక్రియలకు టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాయకులు గ్యార శ్రీనివాస్ హాజరయ్యారు.



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత రెడ్డి మాతృమూర్తి కొలన్ సులోచన గారు స్వర్గస్తులయ్యారు. ఆమె అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, రాజకీయ నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు హాజరై సులోచన పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అంత్యక్రియలకు టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్, మేడ్చల్మల్కాజిగిరి జిల్లా నాయకులు గ్యార శ్రీనివాస్ హాజరయ్యారు. సులోచన పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం కొలన్ హనుమంత రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయనఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో బహదూర్ సమాజ్ పార్టీ నాయకులు సాబేర్ బేగం, బహదూర్ మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ జ్యోతి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కొండపల్లి రజిత పటేల్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సీత, మీనా తదితరులు పాల్గొని సులోచనకు నివాళులర్పించారు. కొలన్ సులోచన మృతి పట్ల నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కొలన్ హనుమంత రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పార్టీలో పదవులు రాని వారు నిరాశ చెందొద్దు, పదవులు వచ్చినా రాకున్నా నేను అందరినీ గుర్తిస్తా

త్వరలోనే మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తతో వన్ టు వన్ మాట్లాడతా

సంగారెడ్డి నియోజకవర్గంలోని 4 మండలాలు, 2 మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశంలో జగ్గారెడ్డి







**లోకల్ గైడ్/ సంగారెడ్డి :** సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం బుధవారం సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ కిసాన్ సెల్‌తో పాటు ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల కమిటీలను సైతం ప్రకటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీలో పదవులు వచ్చిన వారు, రాని వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో పదవులు రాని వారు ఎలాంటి నిరాశకు గురికావద్దని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రతి కార్యకర్తను తాను గుర్తిస్తానని జగ్గారెడ్డి అన్నారు. అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమీక్ష సమావేశాలు సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై త్వరలో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. నాలుగు మండలాలకు చెందిన గెలిచిన, ఓడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో అధికారుల సమక్షంలో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.అదేవిధంగా రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులతోనూ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి నాలుగు రోజుల పాటు వరుసగా సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక్కరితో వన్‌టువన్‌గా మాట్లాడతానని చెప్పారు. ఈ సమావేశాలకు పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను కూడా పిలిచి ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.

## బుగ్గ ఆలయంలో హుండీ చోరీ



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో బుగ్గ రాజా రాజేశ్వర దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది.దొంగలు ఆలయ ఆవరణలోని హుండీ తాళం పగులగొట్టి సుమారు12వేల రూపాయల నగదు చోరీ చేసినట్లు తాళ్లగురిజాల ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.ఆలయ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ లో ఓపెన్

- హార్ట్ సర్జరీ అవసరం లేకుండా ఇన్వాసివ్ మిట్రాక్లిప్ ప్రొసీజర్ ద్వారా అరుదైన శస్త్ర చికిత్స



**ఖమ్మం : లోకల్ గైడ్ :** యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ డాక్టర్ కళా జితేందర్ జైన్ మాట్లాడుతూ గుండె మరియు ఊపిరితిత్తుల సమస్యలతో అత్యంత విషమ స్థితిలో ఉన్న 60 ఏళ్ల పేషెంట్‌కు , యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ మరియు పల్మోనాలజీ బృందాలు విజయవంతంగా 'మినిమల్లీ ఇన్వాసివ్ మిట్రాక్లిప్' ప్రొసీజర్‌ను చేసి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించాయి . ఈ పేషెంట్ దాదాపు మూడు వారాలుగా వెంటిలేటర్ సపోర్ట్‌పై ఉన్నారు . అంతేకాకుండా , తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ (వీ= - గుండె కవాటం సమస్య)తో బాధపడుతున్నారు . దీనివల్ల ఆయనకు పదే పదే హార్ట్ ఫెయిల్యూర్ సమస్య ఎదురైంది . పేషెంట్ గుండెలోని మిట్రల్ వాల్వ్ సరిగ్గా మూసుకోకపోవడం వల్ల , రక్తం వెనక్కి ప్రవహించి గుండెపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది . పేషెంట్ యొక్క విషమ పరిస్థితి , ఊపిరితిత్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని , డాక్టర్లు మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిని ఎంచుకున్నారు . ఓపెన్ - హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే మిట్రల్ రిగర్గిటేషన్‌ను తగ్గించే ఈ 'మిట్రాక్లిప్' ప్రొసీజర్‌ను కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళా జితేందర్ జైన్ మరియు కార్డియాలజీ బృందం, సీనియర్ కన్సల్టెంట్ (క్లినికల్ & ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ) డాక్టర్ వి. నాగార్జున మాటూరు మరియు క్రిటికల్ కేర్ బృందంతో సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తి చేశారు . పేషెంట్ పరిస్థితి చాలా విషమంగా ఉండటం , తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ , ఊపిరితిత్తుల సమస్యలు ఉండటం , అలాగే కొన్ని వారాల పాటు వెంటిలేటర్ పైనే ఉండటం వల్ల ఇది చాలా సవాలుతో కూడుకున్న కేసు . ఇలాంటి హై - రిస్క్ పేషెంట్లకు , సాధారణ ఓపెన్ - హార్ట్ సర్జరీకి బదులుగా మిట్రాక్లిప్ లాంటి మినిమల్లీ ఇన్వేసివ్ విధానం ఒక మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది . ఈ ప్రొసీజర్ విజయవంతం కావడంతో పేషెంట్ గుండె పరిస్థితి మెరుగుపడింది . అలాగే పెద్ద సర్జరీ వల్ల వచ్చే ప్రమాదాలను నివారించి , పేషెంట్ త్వరగా కోలుకునేలా చేయగలిగాము," అని అన్నారు . ఈ ప్రొసీజర్ తర్వాత , పేషెంట్ ఆరోగ్య స్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. చికిత్స జరిగిన కేవలం నాలుగు రోజులకే ఆయనను హాస్పిటల్ నుండి విజయవంతంగా డిశ్చార్జ్ చేశారు . యశోద హాస్పిటల్స్ యొక్క మల్టీడిసిప్లినరీ విధానం , అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సామర్థ్యాలు , అలాగే కార్డియాక్, పల్మనరీ మరియు క్రిటికల్ కేర్ విభాగాల సమన్వయంతో అత్యంత సంక్లిష్టమైన , హై-రిస్క్ గుండె పేషెంట్లకు సైతం మెరుగైన చికిత్స అందించగల సత్తాకు ఈ విజయమే ఒక నిదర్శనం అని అన్నారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ప్రతి నెల 2వ - 4వ బుధవారాలు అందుబాటులో ఉంటానని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్స్ డి. బాలరాజు , డి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.....

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

గణేదాదితో పోలీస్ రెట్టింపు స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

మున్నేరు వద్ద నీటి లభ్యత లేనందున పరిస్థితులకు అనుగుణంగా నిమజ్జన ప్రాంతాలను ఎంపిక చేయాలి

నిమజ్జన రూట్‌మ్యాప్, ట్రాఫిక్ డైవర్షన్ వివరాలను ముందుగానే ప్రకటించాలి

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో, ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్- 09: లోకల్ గైడ్:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక విగ్రహాల నిమజ్జనం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఘనంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. గణేదాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో ఏర్పాట్లు, ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉందని, గణేదా ఖమ్మం నగర పరిధిలోనే 1,000కు పైగా వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగిన నేపథ్యంలో ఈ ఏడాది నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు బ్రిడ్జి వద్ద ప్రస్తుతం అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో లేనందున నిమజ్జనంకు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని అనువైన ప్రాంతంలో ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, పోలీస్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను, సమాచారాన్ని ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీలు, అధికారులు సమన్వయంతో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమాచారం ప్రతి ఒక్కరికి ముందుగానే చేరేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఏటా జరిగే కార్యక్రమమేననే కారణంతో నిర్లక్ష్యం చేయకుండా, పరిస్థితులకు అనుగుణంగా మరింత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రాకపోకలు సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అన్నారు.రూట్‌మ్యాప్, ట్రాఫిక్ డైవర్షన్‌పై ముందస్తు ప్రచారం:వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన రూట్‌మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేసి ప్రజలకు, ఉత్సవ కమిటీలకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. ట్రాఫిక్ డైవర్షన్ అడ్వైజరీని సెప్టెంబర్ 20వ తేదీ సాయంత్రానికి విడుదల చేయాలని సూచించారు.పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిమజ్జన పాయింట్లపై తుది నిర్ణయం తీసుకోవాలని, నిమజ్జనం సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన సంఖ్యలో ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రూట్ మార్గాలకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇంటర్నెట్, టీవీ కేబుల్స్ తదితర వాటిని అవసరమైన చోట్ల సర్దుబాటు చేసి, విగ్రహాల తరలింపునకు ఎలాంటి ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.నిమజ్జన రూట్‌లో రహదారి మరమ్మతు పనులు ఉంటే వెంటనే చేపట్టి పూర్తిచేయాలని, నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్ల సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు:గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లైన్‌మ్యాన్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వయంగా అనధికారికంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకొని ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగల వల్ల ఎలాంటి విద్యుత్ షాక్ ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గణేష్ మండపాల్లో షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు:జిల్లాలోని ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద అవసరమైన బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డుగా వచ్చే చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించాలని, జిల్లాలో ఎక్కడైనా విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను, షిప్టుల వారీగా నియమించాలని, సిబ్బందితో ముందుగానే సమన్వయం చేసుకుని వారికి షిఫ్టుల వివరాలు తెలియజేయాలని అన్నారు.వైద్య, పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి:ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని, మందులు తదితర అత్యవసర వైద్య సామగ్రిని సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రతను పర్యవేక్షించాలని అన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి మండపంలో చేపట్టిన ఏర్పాట్లు, అవసరమైన భద్రతా చర్యల వివరాలను ముందుగానే తెలుసు కోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ తదితర అత్యవసర సేవల అధికారుల సంప్రదింపు వివరాలతో కూడిన చిన్న పోస్టర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడా మద్యం విక్రయాలకు అనుమతి ఇవ్వకూడదని, మద్య నిషేధాన్ని కట్టు దిట్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, విద్యుత్ ఎస్ఈ శ్రీనివాసా చారి, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆలిశెట్టి అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ దోసల సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్, లోకల్ గైడ్ :** పర్యావరణ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని , పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి .పోస్టర్‌ను విడుదల చేశారు. బుధవారము కలెక్టర్ చాంబర్ నందుతెలంగాణా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ ఇంజనీర్ శరత్ చంద్ర వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని అందజేశారు . ఈ సందర్భంగా వినాయక చవితి వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు మరియు ఇతర జల వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలు వినియోగించడం ద్వారా జల వనరుల పరిరక్షణకు తోడ్పడటంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను వినియోగిస్తూ, "మట్టి గణపతిని ప్రతిష్ఠిద్దాం - - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, అధికారులకు సహకరించాలని కోరారు. వినాయక చవితి పండుగ ప్రజల్లో ఐక్యత, భక్తి, సోదరభావాన్ని పెంపొందించేలా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరికి వినాయక మట్టి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సచిన్ జస్వరాజ్ గుట్టర్, జెడ్ పి సి ఇ ఓ సుదీర్, బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, డి పి ఓ జయసుధ, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**లోకల్ గైడ్/ సంగారెడ్డి :** జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినాయక చతుర్థి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ , ఎస్పీ తో కలిసి కలెక్టరేట్ (గీవెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటులో నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. మండపాల వివరాలను నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలను నివారించేందుకు నాణ్యమైన విద్యుత్ వైరింగ్, తగిన భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు క్రేన్లు, తగిన లైటింగ్, బారికేడింగ్, అత్యవసర వైద్య సేవలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేలా ప్రజలు, ముఖ్యంగా యువతలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిమజ్జన కార్యక్రమంలో పోలీసుల సూచనలు, నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతికలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, కాలుష్య నియంత్రణ మండలి, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్‌బీ, మత్స్యశాఖ, నీటిపారుదల, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సంగారెడ్డి తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\